RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :82 || హైదరాబాద్ || మంగళవారం, ఏప్రిల్ 23, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




# 25 నుంచి తెలంగాణకు బీజేపీ జాతీయ నేతలు

- పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి
- ఈ నెల చివరి వారంలో తెలంగాణలో ప్రచారానికి రానున్న కేంద్ర అగ్ర నాయకులు
- ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటన
- ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ
- పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి
- ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ ప్రధాని మోదీ పర్యటన

హైదరాబాద్

తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజక వర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేం దుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్న నేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నా రు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



# ఈ నెల 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల చేస్తామన్న ఇంటర్ బోర్డు
- ఒకేసారి ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటన
- ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు రాసిన దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు

# ఆగస్టు 15లోపు రుణమాఫీ



- ఎన్నికలు అయ్యాక రైతుల రుణమాఫీ చేస్తాం
- ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశా
- ఆరో గ్యారంటీ రైతుల రుణమాఫీ పథకం చేపట్టే లోపే ఎన్నికల కోడ్ వచ్చిందని
- నిజామాబాద్ సభలో కవితపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- కవిత, అర్వింద్‌లు నిజామాబాద్ ప్రజలను మోసం చేశారన్న ముఖ్యమంత్రి
- కవిత ఏం చేయలేదు కాబట్టే ప్రజలు ఓడించారని వ్యాఖ్య
- అర్వింద్ స్పైసిస్ బోర్డు తీసుకువచ్చి పసుపుబోర్డు అంటున్నారని విమర్శ

హైదరాబాద్

ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. ఆరో గ్యారంటీ రైతుల రుణమాఫీ పథకం చేపట్టే లోపే ఎన్నికల కోడ్ వచ్చిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. నిజామాబాద్ నుంచి 2014లో ఎంపీగా గెలిచిన కవిత ఏం చేశారో చెప్పాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ మైదానంలో కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో పాటు స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిజామాబాద్ ప్రజలను వీరిద్దరూ మోసం చేశారని విమర్శించారు. ఈ నియోజకవర్గానికి కవిత ఏం చేశారు?

# 12 నియోజకవర్గాల్లోనే కేసీఆర్ యాత్ర



- ఒకవైపు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇంకోవైపు కూతరు అరెస్ట్.. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు..
- వరుస పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి
- ఇప్పటికే క్యాడర్‌లో నిస్తేజం.. నైరాష్యం
- లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు, క్యాడర్‌లో ఉత్సాహం, ఉత్తేజం నింపడమే లక్ష్యంగా కేసీఆర్ ఎత్తులు
- మే 10వ తేదీ వరకు నిర్వహించే ఈ యాత్రలో 24 రోడ్‌షోలు
- ప్రజల సమస్యల పరిష్కార యాత్రగా పరిష్కారం చేసుకుంటోంది
- 12 నియోజకవర్గాల్లో మాత్రమే సాగాలా ప్రణాళిక సిద్ధం

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఒకవైపు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇంకోవైపు కూతరు అరెస్ట్.. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు.. ఇలా వరుస పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ తరుణంలో లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఇప్పటికే క్యాడర్‌లో నిస్తేజం.. నైరాష్యం నెలకొంది. ఈ పరిస్థితిలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు, క్యాడర్‌లో ఉత్సాహం, ఉత్తేజం నింపడమే లక్ష్యంగా కేసీఆర్ ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే బస్సు యాత్ర చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 24 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. మే 10వ



## కాంగ్రెస్ మావోయిస్టుల తరహాలో ఆలోచిస్తోంది

- ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజల సంపదనంతా లాక్కుంటారు
- ప్రజల సంపద లాక్కునే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలోనే పెట్టింది
- ముస్లింలతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసింది తప్ప వారి ఆర్థిక స్థితిగతులను ఏ మాత్రం మార్చలేదు
- కాంగ్రెస్‌పై మరోసారి ప్రధాని మోదీ సంచలన కామెంట్స్

# బెంగళూరు వేదికగా ఖమ్మం పాలిటిక్స్



- కాంగ్రెస్‌లో ఖమ్మం సీటుపై సస్పెన్స్..
- ఇక సీట్ల పంచాయితీ కాస్తా హైకమాండ్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్
- సోదరుడు ప్రసాద్ రెడ్డికే సీటు కావాలని పొంగులేటి హైకమాండ్‌పై ఒత్తిడి
- తన భార్య నందినికి సీట్లు ఇవ్వకపోతే రాయల నాగేశ్వర రావుకు ఖమ్మం టికెట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం.

హైదరాబాద్

తెలంగాణలో మూడు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థుల ఫైనల్‌పై ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇక సీట్ల పంచాయితీ కాస్తా హైకమాండ్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యింది. బెంగళూరు వేదికగా ఖమ్మం పాలిటిక్స్ నడుస్తున్నాయి. కాగా, ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం మంత్రి పొంగులేటి -

# సంపాదకీయం

## దేశం నిజంగా అభివృద్ధి చెందిదా!

కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ ఆయన 'శ్రీరాముడి అవతారం'గా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఆయన ఫోటోలు 53 కనిపించడం, ఆయన పేరును 69 సార్లు ప్రస్తావించడం గమనిస్తే పార్టీ పేరును మార్చేశారా? అనే అనుమానాలు కలుగక మానదు. కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొంటుండేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటే బిజెపి మాత్రం విధానాలు, దేశభవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. జనసంఘ్ ఆవిర్భావం నుండి ఆ పార్టీకి ఓ సైద్ధాంతిక భూమిక ఏర్పాటులో కీలక పాత్ర వహించిన బలరాజ్ మధోక్ వంటి నేతలను సైతం 'గీత దాటారు' అని బైటకు పంపారు. బిజెపి ఎదుగుదలలో కీలక పాత్ర వహించిన ఎల్‌కె అద్వానిని సైతం పార్టీ అధ్యక్ష పదవి నుండి దించేశారు.వివిధ పార్టీల అందరికి ఆమోదయోగ్యమైన పార్టీగాతీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర వహించిన విశేష ప్రజాదరణ గల వాజపేయి ప్రతిపాదించిన 'గాంధేయ సామ్యవాదం' సిద్ధాంతాన్ని వదిలివేసారు.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండేవి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తు తమ వాదనలు వినిపించగలిగేవారు.కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు.


హోం మంత్రి అమిత్ షా తాజాగా చెప్పినట్లు ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదంటూ వరోక్షంగా సంకేతాలిచ్చారు.కేవలం రష్యా, చైనా వంటి కమ్యూనిస్టు దేశాలలో మాత్రమే ఎన్నికలు ఆ విధంగా జరుగుతూ ఉంటాయి. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా- ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయంలో వ్యక్తి ఆరాధనను పరాకాష్టకు తీసుకెళ్లారు. కాని నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దంపడుతుంది.గత డిసెంబర్ లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయం నుండి బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ ఆయన 'శ్రీరాముడి అవతారం'గా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఆయన ఫోటోలు 53 కనిపించడం, ఆయన పేరును 69 సార్లు ప్రస్తావించడం గమనిస్తే పార్టీ పేరును మార్చేశారా? అనే అనుమానాలు కలుగక మానదు. ఇతరులు ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది.

దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు'శా%' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకోవడం భారత ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు.ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు.ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. కొద్ది రోజుల క్రితమే జమ్మూ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని, తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందని ప్రకటించారు. కనీసం ఆ అంశాలను ఇప్పుడు ప్రస్తావించే ప్రయత్నం చేయలేదు. 2019 ఎన్నికల ప్రణాళికలో దశాబ్దాల క్రితం ఉగ్రవాదం కారణంగా ప్రాణభయంతో ఇక్కడి నుండి పారిపోయిన కశ్మీరీ పండితులు తిరిగి గౌరవంగా వచ్చి, స్థిర నివాసం ఏర్పాటు చేసుకొనే విధంగా చూస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీకి తిలోదకాలిచ్చారు. కనీసం కశ్మీర్ లోయలో ప్రాణభయంతో ఉన్న కొద్ది మంది కశ్మీరీ పండితులలో స్థైర్యం నింపే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. రెండేళ్లుగా తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తుంటే వారికి అవకాశం కలగడం లేదు. అదే విధంగా పశ్చిమ పాకిస్తాన్, ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాలనుండి వచ్చే వారి పునరావాసం కోసం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని 2019 ప్యాకేజీలో ఇచ్చిన హామీని ఇప్పుడు ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు.2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తావించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా ఈ విషయమై చట్టబద్ధమైన హామీ కోసం రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. స్వయంగా ప్రధాన మంత్రి పార్లమెంట్‌లో ఈ విషయమై అధ్యయనం చేసేందుకు ఓ నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సుమారు ఏడాది తర్వాత ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కానీ ఆ కమిటీ ఏమి చేస్తుందో ఎవ్వరికీ తెలియదు. ఈ విషయమై బిజెపి విధానం ఏమిటో చెప్పే ధైర్యం చేయలేకపోతున్నారు. మొదటి సారి మైనారిటీల గురించి బిజెపి ఎన్నికల ప్రణాళిక మౌనం వహిస్తున్నది. కేవలం, ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా అనాగరికమైన ఇటువంటి విధానం అమలు నుండి ముస్లిం మహిళల సాధికారికతకు దోహదం చేశామని మాత్రమే పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పారసీలు వంటివారు) అందరి సాధికారికతకు, గౌరవంతో అభివృద్ధి చెందే విధంగా చేసేందుకు బిజెపి హామీ ఇచ్చింది. ఇప్పుడా ప్రస్తావన లేదు. ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో వారి సైద్ధాంతిక భూమికను కాకుండా ఆర్థిక స్తోమతను పరిగణనలోకి తీసుకోవడం ఈ సందర్భంగా ఆందోళన కలిగిస్తుంది. మోడీ మంత్రివర్గంలో నిజాయితీపరులుగా పేరొందిన జనరల్ వికె సింగ్, అశ్విని చౌబే వంటి వారికి తిరిగి సీట్లు ఇవ్వకుండా సామాజికంగా, రాజకీయంగా ఎటువంటి ప్రాతిపదిక లేకుండా సంపన్నులు కావడమే అర్హతలుగా పేరొందిన వారనేకమంది ఇప్పుడు అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. కనీసం పార్టీలో సభ్యత్వం లేకుండానే పార్టీ సీటు లభించిన తర్వాత మాత్రమే పార్టీ కండువా కప్పుకుంటున్నారు.

# పుస్తకాల పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1995 నుండి నిర్వహించబడుతున్న ఈ ప్రపంచ పుస్తక దినోత్సవం రోజున పుస్తకం చదవడం, ప్రచురించడం, కాపీ హక్కులు వంటి విషయాలను ప్రోత్సహించి వాటి గురించి విస్తృత ప్రచారం చేస్తారు. ప్రపంచ ప్రఖ్యాత రచయిత మిగ్యుఎల్ డి సెర్వంటెస్ పుట్టి మరణించిన తేది ఏప్రిల్ 23, విలియం షేక్స్పియర్, గార్సియాసా డి లా వేగా వంటి రచయితలు మరణించిన తేది, అనేక ఇతర రచయితల పుట్టిన, మరణించిన తేది ఏప్రిల్ 23వ తేది అవడంవల్ల 1995, ఏప్రిల్ 23న యునెస్కో తొలిసారిగా ప్రపంచ పుస్తక దినోత్సవంను నిర్వహించింది.చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి ?వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి.కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు.మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం.అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది.గ్రంథానికి



వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటి ల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది.

అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయా లను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

# భక్తికి, సేవానిరతికి మారు పేరు హన్మంతుడు



హైందవ సంస్కృతిలో పెక్కు పండగలున్నాయి. అవి రుతుపర, మత ప్రమేయ, పురాణేతిహాస సంబంధమైనవి. అందు అసమాన భక్తాగ్రేసరుడు, ఆదర్శ పురుషుడు, నమ్మిన బంటు, సంస్కృతాద్యనేక భాషలు, వ్యాకరణాది శాస్త్రాలు, సంగీతాది కళలలో నిష్ణాతుడు. అయిన హనుమత్ జయంతి ప్రాశస్త్య మైనది.అశ్వథామ బలిర్వ్యాస : హనుమాన్ శ్చ విభీషణ: కృప : పరశురామశ్చ సప్తేతే చిరజీవిన : మార్కండేయస్తు అష్టమ: ప్రోక్త : అశ్వత్థామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు, మార్కండేయుడు తదితరులను చిరంజీవులు గా భావిస్తారు. ఒక కల్పం అంటే నాలుగు వందల ముప్పయి రెండు మిలియన్ల సంవత్సరాలు జీవించే ఎనిమిది మంది చిరంజీవులలో ఒకరైన హనుమంతుని జయంతి ప్రత్యేకత కలిగి ఉంది. భారతావనిలో వివిధ ప్రాంతాలలో హన్మాన్ జయంతిని వివిధ మాసాలలో జరుపు కుంటారు. ఆంజనేయుడు, హనుమంతుడు, హనుమాన్, బజరంగబలి, మారుతి, అంజనిసుతుడు వంటి ఎన్నో పేర్లతో హనుమంతుని ఆరాధిస్తారు. ఉత్తర భారత దేశంలో వారణాసిలో సంకట మోచన దేవాలయం, అయోధ్యలో హన్మాన్ గార్హి దేవాలయాలలో ఈ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో "మార్గళి" మాసం అనగా డిసెంబర్ లేదా జనవరిలలో జరుపు కుంటారు. ఒరియా క్యాలెండర్ ప్రకారం విషభ సంక్రాంతి మొదటి రోజున వైశాఖంలో పాటించే ఆచారం ఉంది. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో వైశాఖ కృష్ణపక్ష మందు పెద్ద హన్మాన్ జయంతిగా జరుపుకునే సాంప్రదాయం ఉంది. చైత్ర పౌర్ణమి (చిన్న హన్మాన్ జయంతి)తో ప్రారంభించి, హన్మాన్ దీక్షలను వైశాఖ కృష్ణ పక్ష దశమి (పెద్ద హన్మాన్ జయంతి)కి ముగిసేలా 41రోజుల మండల దీక్షలను చేపట్టడం ఆనవాయితీగా, సాంప్రదాయ సిద్దంగా వస్తున్నది. ప్రధానంగా రామాయణంలో హనుమంతుని పాత్ర అద్వితీయం. రామాయణంలోని ఆరు కాండల్లోని చివరి మూడు కాండల్లో కథ నడిచిన మహనీయుడు హనుమంతుడు. హనుమంతుని స్తుతించే హనుమత్కవచాన్ని ఆంజనేయాలయంలో లక్ష ఇరవై అయిదు సార్లు పఠించిన వారికి గాలిలో ఎగిరే శక్తి, అణిమాద్యష్టసిద్ధులు లభ్య మవుతాయని నమ్మకం. ప్రేతపతి అయిన శివునికి ఎంత భూతాల మీద ఆధిపత్యం ఉందో హనుమంతునికి అట్టిది కలదని భావిస్తారు. పంచభూతాలను వశం చేసుకున్న పరమాత్ముడు అయన.. జ్ఞానేంద్రియాలను నియంత్రణలో ఉంచుకోగలిగిన మహాశక్తిశాలి. అందుకే గ్రహ పీడకు ఆంజనేయుని కొలుస్తారు. ఉన్మాద రోగాలకు ఆంజనేయ ప్రదక్షిణలు చేస్తారు. చిన్న పిల్లలకు ఆంజనేయ బొమ్మ చెక్కిన యంత్రపు బిళ్ళలను మెడలో కడుతారు. పిల్లలు, పెద్దలు ఆపత్సమయాలలో, భయం కలిగే వేళలలో ఆంజనేయ దండకం చదువడం చిరకాలంగా అనుసరిస్తున్న సంప్రదాయం. శివాజీ గురువైన సమర్ధ రామదాసు హనుమంతుని భక్తుడు కాగా, మహారాష్ట్రుల జెండా మీద గదాపాణియైన హనుమంతుడు ఉంటారు. పాండవ మధ్యముడైన అర్జునుని జెండాపై ఉపవిష్టుడై హనుమంతుడు మహా భారత యుద్ధంలో అర్జునునికి రక్షణగా ఉన్న గాధ అందరికీ తెలిసిందే. హనుమంతుడికి స్వర్గ ప్రాప్తి లభించినా, పవనసుతుడు అందుకు అంగీకరించక, తాను భూమిపైనే రాముడి భక్తుడిగా కలకాలం ఉండిపోతానని కోరుకుంటాడు. అందుకు శ్రీ రాముడు కూడా ఒప్పుకుంటాడు. ఈ కారణంగానే భూమిపై రాముడిని ఇప్పటికీ భజనలు, కీర్తనలతో కొలుస్తున్నారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్న ఆంజనేయుడు, అవతార పురుషుడు అయిన శ్రీ రాముడినే తన హృదయంలో బంధించి భక్తిలో ఎవరికీ సాటి లేదని చాటాడు. హనుమంతుడు సీతా రాముల దాసునిగా, రామ భక్తునిగా, విజయ ప్రదాతగా, రక్షకునిగా హిందూ మతములో అత్యంత భక్తి శ్రద్ధలతో కొలువబడే దైవంగా నిత్య పూజలు అందుకుంటున్నాడు. ప్రతి గ్రామానికీ ఆయన క్షేత్ర పాలకుడు. అంటే గ్రామ రక్షకుడు. భగవద్దాసులలో సాటిలేని ఆంజనే యుని పూజకు ఉద్దిష్టమైన చైత్ర పూర్ణిమతోపాటు, వైశాఖ బహుళ దశమి నాడు కూడా ప్రత్యేక ఆర్చనలు, పూజాదులు నిర్వహించడం సదాచార సాంప్రదాయంగా వస్తున్నది. రావణుని బారి నుండి శనిని ఆంజనేయుడు కాపాడుతాడు. అందుకు ఋణపడిన శనీశ్వరుడు.. హనుమంతుడిని సేవించేందుకు ఉద్యుక్తుడవుతాడు. అయితే తన భక్తులకు శని ప్రభావం లేకుండా చూడాలని శనీశ్వరుడిని హనుమ అడుగుతాడు. అప్పటి నుంచి హనుమంతుడిని కొలిచేవారిపై శని చెడు ప్రభావం ఉండదనే విశ్వాసంతో, శని దేవుని పూజించేవారు తప్పనిసరిగా అంజన్నను కొలుస్తారు. అంతేకాదు హనుమాన్ చాలీసా రోజూ పఠిస్తే శని చెడు ప్రభావం సోకదని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# అనితర సాధ్యం...సుబ్రహ్మణ్య శర్మ సేవాభావం

ఒక మారుమూల చిన్న గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవడం, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేట్లు చేయడం, అంతర్జాతీయ చిత్రపటంపై కూడా ఓ కుగ్రామం పేరును పరిచయము చేయడం సామాన్యమైన విషయమేమీ కాదు. దాని వెనక మొక్కవోని ధైర్యం, పట్టుదల, చిత్తశుద్ధి, అంకితభావం, విరామం ఎరుగని కృషి, అన్నిటికీ మించి అకుంఠిత కార్యదీక్ష కలబోసిన ఒక అరుదైన వ్యక్తిత్వం ఉంది. స్వలాభాపేక్ష లేని నిస్వార్థ సేవా భావం ఆ వ్యక్తిత్వంలో కలగలిసి పోయింది. ఆ అరుదైన ఆదర్శ వ్యక్తిత్వం చెందిన తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మది. పెద్దగా చదువుకోకున్నా విద్యారంగంలో, గ్రామ అభివృద్ధిలో ఇతోధిక సేవ చేసి సుబ్రహ్మణ్య శర్మ మహబూబ్ నగర్ జిల్లా, బిజినేపల్లి మండలం పాలెం గ్రామ అభివృద్ధికి మారు పేరుగా నిలిచారు. అప్పట్లోనే ఆయన సేవలను గుర్తిస్తూ జాతీయస్థాయిలో కూడా అనేక పత్రికలు ప్రత్యేక కథనాలు రాశాయి. రాష్ట్రస్థాయిలోనే గ్రామానికి పేరుతెచ్చి ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా సేవచేసి, తన స్వంత ఆస్తులనే గ్రామాభివృద్ధికి వెచ్చించిన మహనీయుడిగా నిలిచిన సుబ్బయ్య. పాలెం కుగ్రామానికి పట్టణస్థాయి వసతులు కల్పించడానికి కృషిచేశారు. తాను స్థాపించిన కళాశాలలో అభ్యసించిన విద్యార్థులందరో నేడు కవులుగా చెలామణి అవుతున్నారు. ఆయన నిలవెత్తు కాంస్య విగ్రహం అప్పటి రాష్ట్ర గవర్నరు కుముద్‌బెన్ జోషిచే ఆవిష్కరించబడింది. సుబ్బయ్య స్థాపించిన పాఠశాల పేరును తోటపల్లి సుబ్రహ్మణ్యం స్మారక ఉన్నత పాఠశాలగా పేరుమార్చి ఆయన సేవలను గుర్తించారు. 2006లో సుబ్రహ్మణ్యం చేసిన సేవలపై ప్రత్యేకంగా ఒక పుస్తకమే వెలువడింది.తోటపల్లి సుబ్రహ్మణ్యం 1926, ఏప్రిల్ 23న సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి సత్యమూర్తి, తల్లి భగీరథమ్మ. తల్లిదండ్రులు మొదట ఈయనకు పౌరోహిత్యం నేర్పాలని ప్రయత్నించారు. కాని సుబ్రహ్మణ్యంకు దీనిపై ఆసక్తి లేకుండేది. అప్పుడు గ్రామంలో ఒకేఒక పాఠశాల, అదీ కూడా ఏకోపాధ్యాయ పాఠశాల ఉండేది. అందులోనే కొంతవరకు తెలుగు, ఉర్దూ అభ్యసించారు.ప్రారంభంలో సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుడిగా జీవనం ఆరంభించారు. కాని ఈ వృత్తిలో ఇతనికి ఆసక్తి లేకుండేది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి వ్యవసాయం చేయడం ప్రారంభించారు. తాను 22 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతల బరువు మోయాల్సి వచ్చింది. తమ్ముడు రామేశ్వర్‌ను ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయ పడినారు. రామేశ్వర్‌కు ఉన్నత ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్ననూ అది కాదని గ్రామాభివృద్ధిలో తనకు సహకరం అందించవలసిందిగా, తనకు తోడుగా ఉండవలసిందిగా కోరడంతో చివరి వరకు రామ లక్ష్మణులులా ఆదర్శ సోదరులు ఇద్దరూ కలిసే గ్రామాభివృద్ధిలో పాలుపంచు కున్నారు.1960 నాటికి పాలెం గ్రామం 1300 జనాభాతో జిల్లాలో పూర్తిగా వెనకబడిన ప్రాంతం. అదే సమయంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రారంభమవడంతో గ్రామాన్ని ఎలాగైనా అభివృద్ధి చేయాలనే తలంపుతో గ్రామ ప్రజలను ఏకం చేసి సుబ్రహ్మణ్యం నడుంబిగించారు.ప్రతి పంచాయతి బ్లాకులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని ప్రభుత్వం భావించడంతో ఆ కేంద్రాన్ని పాలెంకు రప్పించడానికి సుబ్బయ్య ప్రయత్నించారు. బ్లాకు కేంద్రం బిజినేపల్లి కాకుండా చిన్న గ్రామమైన పాలెంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు అభ్యంతర పర్చిననూ తన శక్తినంత ధార పోసినారు. ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు కావలసిన 2 ఎకరాల భూమిని బ్లాకు కేంద్రంలో సకాలంలో సమకూరక పోవడంతో పాలెంలో తనకున్న స్వంత భూమిని ఇస్తానని, దానికి తోడు రూ 10000/- కూడా విరాళం ఇవ్వదల్చు కున్నానని చెప్పి మొదటి



సారిగా గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషిచేసి సఫలీకృతులైనారు.గ్రామంలో అధ్యాత్మిక విలువలు పెంచాలనే తలంపుతో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి పూనుకొని గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి చేత ఆలయానికి ప్రారంభోత్సవం చేయించారు. అప్పట్లో గ్రామంలో కేవలం ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉండేది. తర్వాతి చదువులకై నాగర్‌కర్నూల్ వెళ్ళవలసి వచ్చేది. కాబట్టి ముందుగా ఉన్నతపాఠశాల నెలకొల్పాలని సంకల్పించి, దానికి అనుబంధంగా వసతి గృహాన్నికూడా ఎర్పాటుచేశారు. ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఓరియంటల్ కళాశాల కూడా స్థాపించారు. ఇక్కడ స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాలోనే రెండవది కాగా రాష్ట్రంలోనే ఒక గ్రామంలో స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటిది.జిల్లాలోనే ఏకైక వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెంలో ఏర్పాటు కావడానికి కారకుడు సుబ్బయ్యనే. పట్టుబట్టి తన స్వంత భూములు కూడా దీనికై ధారబోసి పరిశోధన కేంద్రాన్ని రప్పించు కున్నారు. 'పౌల్ట్రీ, ఇతర పరిశ్రమలు అధ్యాత్మికంగా, విద్యాపరంగా గ్రామం పేరు పొందినప్పటికీ పారిశ్రామికంగా కూడా ముందంజ వేయాలని తలచి ముందుగా సుబ్బయ్య పౌల్ట్రీ పరిశ్రమను గ్రామానికి రప్పించు కున్నారు. ఆ తర్వాత ఇతర పరిశ్రమలు కూడా గ్రామంలో స్థాపించడానికి సుబ్బయ్య కృషిచేశారు.జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామానికి బస్సుసౌకర్యం కోసం కృషిచేసి స్టేషను నిర్మాణానికి పాటు పడ్డారు. అప్పట్లో సమితికేంద్రంలో కూడా బస్టాండ్ లేకుండేది, అయితే పాలెం గ్రామానికి భక్తులు, డిగ్రీ, ఓరియంటల్ కళాశాలలో అభ్యసించే విద్యార్థులు దూర ప్రాంతాలనుంచి వస్తున్నారని పట్టుపట్టి బస్సుస్టేషను నిర్మాణానికి కారకులయ్యారు.జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి కారకుడైన సుబ్బయ్య ప్రపంచ పౌల్ట్రీ సంస్థ కోరికపై అమెరికా వెళ్ళి పౌల్ట్రీ, డెయిరీ, వ్యవసాయ ఉత్పాదకతలపై పరిశోధన చేశారు. అక్కడికి వచ్చిన తర్వాత పాలెంలో అమలు చేయడానికి ప్రయత్నించారు.ఒక కుగ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా పేరుతేవడానికి సుబ్బయ్య కృషిచేయడమే కాకుండా సఫలీకృతుడైనారు. అప్పట్లో పాలెం గ్రామం రాష్ట్ర స్థాయిలో పేరు సంపాదించ డానికి సుబ్బయ్య కృషే కారణం.

# ఆంగ్ల సాహిత్య శిఖరం విలియమ్ షేక్స్‌పియర్

23 ఏప్రిల్ 1564న ఇంగ్లాండ్, స్టాన్ఫర్డ్‌లోని తోలు వ్యాపారి కుటుంబంలో మేరీ ఆర్డన్, జాన్ షేక్స్‌ఫియర్ దంపతులకు జన్మించిన విలియమ్ షేక్స్‌ఫియర్ 26 ఏప్రిల్‌న బాప్టిజమ్ స్వీకరించారు. విలియమ్ షేర్స్‌ఫియర్ తల్లితండ్రులతో పాటు సంతానం కూడా నిరక్షరాస్యులే అయినప్పటికీ విలియమ్ షేక్స్‌ఫియర్ మాత్రమే ప్రపంచ ఆంగ్ల సాహిత్య చరిత్రలో చెరగని ముద్రను వేశారు. ప్రఖ్యాత నాటక రచయిత, కవి, రంగస్థల నటుడైన షేక్స్‌ఫియర్ స్ట్రాట్‌ఫర్డ్ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. ఇంగ్లాండ్ జాతీయ కవి: 'ఇంగ్లాండ్ జాతీయ కవి'గా పేరుగాంచిన షేక్స్‌ఫియర్ 39 నాటకాలు, 154 సోనెట్స్, మూడు దీర్ఘ కవితలు, ఇతర రచనలు ఎన్నో చేశారు. వారు రచించిన అత్యద్భుత నాటకాలను అనేక ప్రపంచ భాషల్లోకి కూడా అనువదించారు. తన 18వ ఏట 26 ఏండ్ల వయస్సుగల 'అన్నే హాత్‌వే'ను వివాహమాడి ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చారు. ప్రథమ సంతానంగా 1583లో కూతురు 'సుసన్నా', 1585లో కవల పిల్లలు 'హామ్‌నెట్', 'జూడిత్'లు జన్మించారు. 1985 తరువాత 7 సంవత్సరాలు ఏమి చేశారో తెలియని (బహుశ ఉపాధ్యాయుడిగా లేదా వేటగాడిగా చేసి ఉండవచ్చని) అజ్ఞాత చరిత్రను 'లాస్ట్ ఇయర్స్'గా రికార్డు చేశారు. సాహిత్య ప్రతిభ: షేక్స్‌ఫియర్ ప్రముఖ రచనల్లో హామ్లెట్, రోమియో అండ్ జూలియట్, ఒథెల్లో, కింగ్ లియర్, కింగ్ జాన్, జూలియస్ సీజర్, క్వీన్ ఎలిజబెత్, మర్చంట్ ఆఫ్ వెన్నిస్, 3 భాగాల హెన్రీ ?%ఎ%, కామెడీ ఆఫ్ ఎరర్స్, ది టెంపెస్ట్, మాక్‌బెత్ లాంటి అనేక సాహిత్య కళాఖండాలు ఉన్నాయి. నాటి సాంప్రదాయ కుటుంబ శైలికి దగ్గరగా ఉండేలా, నూతనత్వం మేళవించి, ప్రేమల నుండి యుద్ధాల వరకు ఆకర్షణీయంగా, వాస్తవానికి దగ్గరగా, తనదైన సరళ శైలిలో తన రచనలను చేశారు. విశ్వవిద్యాలయ విద్య కూడా చదవని విలియమ్ షేక్స్‌ఫియర్ తన జీవిత కాలంలో హాస్య, ప్రేమకథా, చారిత్రక, విషాద రచనలు ఎన్నో చేశారు. తన వ్యక్తిగత జీవితం గూర్చి స్పష్టమైన వివరాలు తెలియనప్పటికీ, ఆయన రచనల్లో మానవీయ భావోద్వేగాలు, సంఘర్షణలు గత నాలుగు శతాబ్దాలుగా కొనయాడబడుతున్నవి. విలియమ్ షేక్స్‌ఫియర్ ప్రపంచ ప్రఖ్యాత అత్యుత్తమ ఆంగ్ల సాహిత్యకారుడే అయినప్పటికీ, అతని జీవిత విశేషాలు సవివరంగా తెలియక పోవడం విచారకరం.

జయంతి, వర్ధంతి 23 ఏప్రిల్: తన జన్మదినం రోజుననే తన 52వ ఏట 23 ఏప్రిల్ 1616న తుది శ్వాస విడవడం జరిగింది. విలియమ్ షేక్స్‌ఫియర్ భౌతికంగా మన ముందు లేకపోయినా, తన నాణ్యమైన రచనలు కాలం ఉన్నంత వరకు మనల్ని నడిపిస్తూ, ఉల్లాస పరుస్తూ, జీవిత కష్ట సుఖాలను రుచి చూపిస్తూ, విశ్వ మానవాళికి మార్గదర్శకంగా ఉంటాయనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పరీక్ష ఫలితాల దృష్ట్యా విద్యార్థులు ఒత్తిడిలకు లోను కావద్దు

**డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ**



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ సోమవారం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు రోజులలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలుబడుతున్న దృష్ట్యా పరీక్షల్లో ఫెయిల్ అయితే అభద్రత భావాలకి లోను కావద్దని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు. ఒకవేళ ఫెయిల్ అయితే పట్టుదలతో చదివి సప్లిమెంటరీ పరీక్ష నందు పాస్ కావాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు. ఒకవేళ మానసిక సమస్యలు ఉంటే టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ (14416) కాల్ కు ఫోన్ చేయాలని వీరు 24 గంటల సదుపాయం కలదని సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు. అటువంటి వారికి వైద్యులు ఉచితంగా కౌన్సిలింగ్ ఇస్తారని చెప్పారు. ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అవసరమని గుర్తిస్తే కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య విభాగాన్ని సంప్రదించాలని డిఎంహెచ్ఓ శశికళ, ప్రోగ్రాం ఆఫీసర్ సార్ డాక్టర్ జి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బూద్ ఉన్నారు.

# లకారం ట్యాంక్ బండ్ వద్ద బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రచారం.

– అవినీతికి , వారసత్వ, కుటుంబ పాలనకు జన్మస్థానం కాంగ్రెస్.

– వడోదరలో రాహుల్ గాంధీ కంటే దిక్కు లేదు.రాహుల్ ఓటమి ఖాయం.

అత్యధిక సీట్లతో భాజాపా అఖండ విజయకేతనం.



– దేశంలో మోడీ ప్రభంజనం నడుస్తుంది.

ఖమ్మం ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సోమవారం ఉదయం ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పార్కులో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న యువకులను, రిటైర్డ్ ఉద్యోగులను, చిరు వ్యాపారులతో ముచ్చటించారు. దేశంలో మోదీ హవా నడుస్తుందని, ఖచ్చితంగా తమ ఓటు బీజేపీకే వేస్తామని అక్కడున్న యువత చెప్పారన్నారు. అక్కడున్న చిరు వ్యాపారులను కలిసి కేంద్ర బీజేపీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. దేశంలో నరేంద్ర మోడీ మేనియా నడుస్తుందని, అత్యధిక సీట్లతో మూడోసారి బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందని, అవినీతికి వారసత్వం రాజకీయాలకు కుటుంబ పాలనకు బంధుప్రీతికి పరాకాష్ట కాంగ్రెస్ పార్టీ అని, పరిపాలన దక్షతలేని వెన్నెముక లేని పార్టీ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ నాయకుడికి వడోదరలో దిక్కు లేదని, రాహుల్ ఓటమి ఖాయమని ఆయన పేర్కొన్నారు. కుటిల కుల రాజకీయాలకు కుటుంబంలోనే సీట్లు కేటాయించుకోవడంలోను కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని, పరువు కాటకాలకు అవినీతికి అరాచకానికి జన్మస్థానం కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఎద్దేవ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు విజ్ఞులు అని వారు తెలివిగా వారి ఓటును బిజెపి పార్టీకి వేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి నేతలు దొంతి జ్వాల నరసింహారావు, కిరణ్ కుమార్ ముఖ్య నాయకులు ఉన్నారు.

# మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించండి



లింగాల ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): వచ్చే నెల 13వ తేదీన లోక్ సభ ఎన్నికల్లో సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఉద్యోగులు యువత తదితరులు అధిక సంఖ్యలో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లింగాల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ సోమవారం లింగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేయడం జరిగింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి చేపడితే బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. అందుకని ప్రజలు ఓటు వేసి ముందు గ్రహించి ఇతర పార్టీల వ్యక్తులు కాంగ్రెస్ పార్టీపై పుష్పచారం చేసి తమ ఓటు బ్యాంకు ను బలోపేతం చేసుకునే ఉద్దేశం ఉంటుందని,అందుకని ప్రజలే ఇతర పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లురవికి ఓటు వేసి గెలిపిస్తే మన నాగర్కర్నూల్ జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదం చేయడం జరుగుతుందని అన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా అఖండ సాయి నామ జపము







జగిత్యాల ఏప్రిల్ 22( వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారము జరిగే హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని13 గంటల పాటు నిర్వీ రామము గా జరిగే అఖండ సాయి నామ జపము నిర్వహిస్తున్నాం అని ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి అఖండ సాయి నామ జపము ని ప్రారంభించాం అని అధ్యక్షులు అన్నారు.. లక్మి గణేష్ మందిరం సత్సంగ సభ్యులచే ప్రారంభ మైన రామ నామ తారక మంత్రము రాత్రి 9 గంటల వరకు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంక రించిన వేదిక పై నిలిపి అభి శేకం, అలంకరణ చేశారు. మాతలు రామ నామ తారక మంత్రము జపిస్తూ నృత్యాలు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొత్త మోహన్, వీర బత్తిని శ్రిని వాస్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,కొత్తపెల్లి శ్రీనివాస్,నాగభూషణం,అనంతులా ప్రేమ్,రావి కంటి రాములు, ఎర్ర రంజిత్, నూనె రాధ కిషన్,మాను క సంతోష్,%ఖూఎ% క్రిష్ణ, ఉటురీ ఉమాపతి, బొనగిరి వాసు, మాతలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా..?

**కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు**

**ప్రభుత్వ భూములను కాపాడాలని మండల ప్రజల ఫిర్యాదు**

**మామూలుగా తీసుకుంటున్న అధికారులు**





కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్22,(వుదయం ప్రతినిధి): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రముతో పాటు మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని, అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలని భవిష్యత్తు లో భూములు కబ్జాకు



గురి కాకుండా భవిష్యత్ తరాలకు ప్రజా ప్రయోజనాలకు ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడేలా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని,అధికారుల కనుసన్నల్లోనే ప్రభుత్వ భూముల కబ్జా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని మండల ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి.మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాల సమీపంలోని బీసీ హాస్టల్ కి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని, అదేవిధంగా ముంజంపల్లి గ్రామ పంచాయతీలోని స్మశాన వాటికకు సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములను కాపాడాలని తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు మండల ప్రజలు ఫిర్యాదు చేశారు.అదేవిధంగా సలుగుపల్లి చౌరస్తాలోని మీనీ బస్టాండ్ ఆక్రమనకు గురికాగా, రంగాపూర్,లంబాడిగూడ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకొవడం నేలమట్టం కావడంతో అట్టి భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని కబ్జా చేశారు. అంతేకాకుండా చెరువులు, కుంటలకు సంబంధించిన శిఖం భూములు సైతం కబ్జాకు గురవుతున్నాయి. ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే అట్టి వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నప్పటికిని ఫిర్యాదు చేసినప్పటికీ ని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని,అధికారుల కను సన్నాల్లోనే ప్రభుత్వ స్థలాల కబ్జా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, అందుకే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని చర్యలు తీసుకోకుండా మామూలుగా తీసుకుంటున్నారని మండలవాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడి భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కోసం ఉ పయోగపడేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పలువురు రాజకీయ ప్రముఖులకు పెద్దమ్మ పండుగ ఆహ్వానం..





కొండపాక/వుదయం:

మండలంలోని దుద్దెడ గ్రామంలో మే 2 నుంచి 4వరకు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో జరగనున్న పెద్దమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు రావాల్సిందిగా మాజీ మంత్రి, మల్కాజ్గిరి భాజపా పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు,ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షుడు మిద్దె శివకుమార్,పెద్దమ్మ గుడి కమిటీ అధ్యక్షుడు కాట రమేష్,ప్రధాన కార్యదర్శులు పోతుగంటి నాగరాజు,చిలువముల శ్రీనివాస్,కోశాధికారులు చిలువముల కనకయ్య,పోతుగంటి నర్సింగారావు,సంఘం సభ్యులు కాట యాదగిరి, పాతర్ల కొండల్,జగపతి నాగరాజు,మిద్దె భూమయ్య,దయ్యాల బాలనర్స్,దుస్స చంద్రం,కాట నరేష్,మంతూరి శంకర్, చిలుముల కనకయ్య,తిరుపతి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగినపల్లి గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొడుగు గేరి లో నేడు హనుమాన్ జయంతి వేడుకలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి)పట్టణంలోని గొడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో నేడు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి అభిషేకము పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న దానం ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతిని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పి.రాంబాబు



జగిత్యాల ఏప్రిల్ 22 ( వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం సారంగాపూర్, బుగ్గారం మండలాల్లోని యశ్వంత్ రావుపేట , బట్టపల్లి, పోతారం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ , తదితరులు ఉన్నారు.

# బీజేపీ సీనియర్ నాయకునికి ఆర్థిక సహాయం అందజేత



ఖానాపూర్,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు చేపూరి గోపాల్ కు బిజెపి మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి చెందిన చేపూరి గోపాల్ శక్తి కేంద్రం ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు.కాగా ఆయన రెండు కిడ్నీలు పాడైపోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు రోటిగూడ లో ఉన్న గోపాల్ ఇంటికి వెళ్లి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య,బూత్ అధ్యక్షులు ఉప్పు రాజన్న,మేడ అశోక్,శ్రీకోటి జలంధర్,పల్లె లచ్చన్న,కొంతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్ ఎన్సిడి పోర్టల్ నందు త్వరగా లింక్ చేయాలి



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు, ఆక్టివ్ సూపర్వైజర్ లకు డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో అన్ని ప్రోగ్రామ్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో ఉన్న పాపులేషన్, ముఖ్యంగా బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు ఎన్సిడి పోర్టల్ నందు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులను లింక్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఏ ఎన్ ఎమ్ లు, ఎమ్ ఎల్ హెచ్ పి సిబ్బంది త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇట్టి ఆయుష్మాన్ హెల్త్ అకౌంట్ కార్డు నేరుగా డెమోగ్రఫీ ద్వారా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బూద్, ఏఎస్ఓ తిరుమలేశ్ రెడ్డి, డిడిఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు అంబలి దివ్య ఔషధం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా ఉండేందుకు అంబలి దివ్య ఔషదంల పని చేస్తుందని ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు గీత అన్నారు. సోమవారం గీత హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా అంబలి వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఎండలు విపరీతంగా ఉండటం తో ఎక్కువ మొత్తంలో నీళ్లు సేవించాలని ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్ధులు బాలింతలు ఎండల్లో బయట తిరగరాదని సూచించారు. ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున శరీరంలో నీటిశాతం తక్కువై బిపి తగ్గుతుందని నిమ్మరసం ,అంబలి ,ఓవరెస్ పౌడర్ సేవిస్తూ ఉండటం వలన వడ దెబ్బ తోపాటు విరోచనాల బారిన పడకుండా నివారించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ థౌసిప్ భరత్ వివేక్ స్పందన శిరీష పిఆర్ వొ రాజేష్ అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి గా తాండ్ర వినోద్ రావు కి బీ ఫాం అందజేసిన ప్రభారి శ్రీకాంత్

**అఖండ మెజార్టీతో విజయకేతనం ఎగురవేసి మోడీకి కానుకగా ఇవ్వాలని ఆకాంక్షించిన ప్రబారి శ్రీకాంత్**



ఖమ్మం ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్ సోమవారం నాడు బీ ఫాం అందజేశారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు కు బీఫామ్ అందజేయడం జరిగింది సేవా రంగంలో ఎంతో అనుభవం గడించి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన వినోద్ రావు ఖమ్మంలో అత్యధిక మెజారిటీ తో విజయ దుందుభి మోగించి నరేంద్ర మోడీ సైనికుడిగా పార్లమెంటులో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ వారు శుభాకాంక్షలు తెలియజేసారు. వినోద్ రావు లాంటి స్వచ్ఛమైన మనిషి, సేవాతత్పరుడు, పుట్టిన గడ్డకు సేవ చేయాలని తపించే వ్యక్తి కి పోటీచేసే అవకాశం రావడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ– తన మీద ఎంతో నమ్మకంతో ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి, హోం శాఖ మాత్యులు అమిత్ షా సినిమా కి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి గారికి, సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి కి, ధర్మారావు కి ధన్యవాదాలు తెలిపారు.నా సేవలకు గుర్తింపుగా పార్టీ ఇచ్చిన సువర్ణావకాశం ఇది. ప్రజల్లో మోడీ పట్ల ఉన్న ప్రేమానురాగాలు, అభిమానం ఎంతగానో ఉన్నాయి. రాముడి దయతో, మోడీ ఆశీస్సులతో, ప్రజల దీవెనలతో ఈ సారి ఖమ్మంలో కమలం వికసించడం తథ్యం," అని అయన ధీమా వ్యక్తం చేశారు.

# ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్నం శేఖర్ రెడ్డి**



వెల్దండ ఏప్రిల్ 22 ( వు ద యం ప్రతినిధి) ఉపాధి కూలీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించరాదని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎ న్నం శేఖర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఉదయం వెల్దండ సమీపంలో గల కొండ కత్వ వ్యవసాయ పొలాల దగ్గర నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు ఈ మేరకు వారి సమస్యలను అడిగి తెలుసుకున్న కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి కులీలు మాట్లాడుతు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుంది కాని రోజులు, నేలలు, గడిచిన డబ్బులు సమయానికి రావటం లేదని 2021 నుండీ బిల్లులు ఇంకా కొని రాలేదని తేలిపారు ఎండలు ఎక్కువగా ఉనాయి పని సమయంలో త్రాగునీరు అందించటం లేదని సమస్యల చెప్పారు దీంతో వెంటనే సేకరించిన వివరాలతో సంబంధిత మండల అధికారి కి శేఖర్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు రెండు రోజుల్లో సమస్యను పరిష్యరిస్తామని అదికారి పేర్కొన్నట్లు లేని ఎడల వారి సమస్యపై కులీలాతో కలిసి పోరాటం చేస్తామని శేఖర్ రెడ్డి అధికారులను హెచరించారు ఈ విషయాలనూ సమస్యలనూ పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని చెప్పటం జరిగిందిఈ కార్యక్రమములో నాయకులు జంగయ్య యాదవ్, రామస్వామి, పెద్దయ్య, మోహన్ రెడ్డి తదితరులు పల్గొనారు

## నేడు పార్లమెంటు స్థానానికి ఎంపీ కవిత ఎంపీగా నామినేషన్. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలి.

**మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.**



ఖానాపురం ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): నేడు మంగళవారం ఉదయం మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున రెండవసారి మాలోత్ కవిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అండదండలతో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో మహబూబాబాద్ కు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఐఏఎస్ సాధించిన అఖిల్ కు సన్మానం



కొండపాక/వుదయం:
సివిల్స్ 321 ర్యాంకు సాధించిన కొండపాక కు చెందిన బుద్ధి అఖిల్ ను కొండపాక అంబేద్కర్ సంఘం సభ్యులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం,శాలువాలతో సన్మానించారు.అనంతరం సిద్దిపేట జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ మాట్లాడుతూ ఐఏఎస్ సాధించిన బుద్ధి అఖిల్ ను ఆదర్శంగా తీసుకొని యువత నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు పరశురాములు, బాలకిషన్, దుర్గయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా షిరిడీ సాయిబాబా దేవాలయ 24వ వార్షికోత్సవం





రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంతంలో గల షిరిడి సాయిబాబా దేవాలయపు 24వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా విగ్రహానికి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆలయ ప్రాంగణంలో సాయినాథుడికి ప్రత్యేక అభిషేకము, హోమము, తీర్థప్రసాదాలు సాయినాధుడికి హారతులు, భక్త బృందం భజన కార్యక్రమం, పల్లకి సేవ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ మాట్లాడుతూ... దేవాలయం 24 సంవత్సరాల వార్షిక మహోత్సవ కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా, షిరిడి సాయి నాధుడికి సమస్త భక్తుల సహకారంతో సాయిబాబా కు అనేక రకమైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సాయినాథుడి మహిమతో దేవాలయం బ్రహ్మాండంగా ప్రతి సంవత్సరం అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని,భక్తులు సాయిబాబా పట్ల భక్తి శ్రద్ధలతో దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు.

# ముడుపు కట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి...



జగిత్యాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) ప్రముఖ కొండగట్టు పుణ్యక్షేత్రంలో సోమవారం ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముడుపు కట్టిన నిజామాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మాజీమంత్రి రాజేశం గౌడ్ లకు తీర్థ ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈకార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తో పాటు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు దావ సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల పదాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సాంబా శివరెడ్డి జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఅర్ఎస్ ఆర్గనైజషన్ సెక్రటరీ, సీనియర్ నాయకులు సాంబ శివరెడ్డి జన్మదిన వేడుకలు బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఅర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సాంబా శివరెడ్డిని గజమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు దశరథ్, నీరుడు యాదగిరి, దివాకర్ రెడ్డి, కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోపు మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ఆయన నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవన%శీ%లో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో పూర్తి కావస్తున్న మెడికల్ కళాశాల తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ , ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ లు, అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్ లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్, ఫార్మసీ స్టోర్ రూమ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన గదుల ముందు ఆయా డిపార్ట్మెంట్ ల బోర్డులను పెద్ద అక్షరాలతో రాయించి పెట్టాలని సూచించారు. ప్రస్తుతం రాసి ఉంచిన బోర్డులతో పాటు అక్షరాలు కూడా చిన్నగా ఉన్నాయని, పెద్ద అక్షరాలతో పెద్ద బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గదిలో అధికారులతో మెడికల్ కాలేజీకి అవసరమైన వైద్యుల జాబితాను పరిశీలించారు. మెడికల్ కాలేజీలో విధులు నిర్వహించే వైదుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. మొత్తం 19 మంది వైద్యుల ఆధార్ కార్డులతో బయోమెట్రిక్ హాజరు కు అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే ఆసుపత్రి పై అంతస్థులో ఇటీవలే ఏర్పాటు చేసిన కొత్త వార్డును, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య డీ.ఎం.ఈ శివ ప్రసాద్, మహబూబ్ నగర్ మెడికల్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ రమేష్, నారాయణ పేట మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రా%శీ%కిషన్, టీఎస్ ఎంఐడిసి ఈఈ జైపాల్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, ఆర్ఎంవో పావని

# మోడీకి ఓటమి భయం పట్టుకుంది..!

**మైనార్టీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అఖిల్ పాషా**



హనుమకొండ, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) : కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం పదేళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు ఏం చేశాడో చెప్పుకోవడానికి ఏమి లేక మత రాజకీయాలు చేస్తూ.. రామ్ మందిర్, కృష్ణ మందిరం నిర్మించానంటూ దేశాన్ని మను ధర్మ0 వైపు తీసుకెళ్తున్నారు అని తెలంగాణ మైనార్టీ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అఖిల్ పాషా అన్నారు. సోమవారం సుబేదారిలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి మ్యానిపిస్టో ఓటర్ల పై ప్రభావం చూపడంతో మోడీకి ఓటమి భయం పుట్టుకుందని ఎద్దేవా చేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో ప్రచార సభలో నరేంద్ర మోడీ హిందువుల సంపదలను ముస్లింలకు పని చేస్తారని హిందువులను రెచ్చగొట్టి మరోసారి ప్రధానమంత్రి కావాలని కలలు అంటున్నాడని దుయ్యబట్టారు. ఇండియా కూటమి మ్యానిపేస్టోలో హామీలైన మహిళలకు ఏడాదికి రూ లక్ష, రెండు కోట్ల ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధర ముస్లిం లీగ్ మ్యానిఫెస్టో ఎలా అవుతుందో మోడీప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాడని అఖిల్ పాషా విమర్శించారు. ఈ సమావేశంలో మజహార్ హుస్సేన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొచ్చు రాజు స్వేరో



వరంగల్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) : సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బొచ్చు రాజు స్వేరో కలెక్టర్ ప్రావిణ్య కి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో ఒక విద్యార్థి నాయకుడిగా మన చుట్టూ ఉన్న సమాజంలో నీ వివక్షను పారద్రోలానే లక్ష్యంతో విద్యార్థులు కూడా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుంది అనే భావనతో మొదటిసారి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి నన్ను ప్రతిపాదించిన నా తోటి స్వేరోలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

ఎంపీ అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల ప్రజల సమస్యలను తీర్చడం కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను ఆశీర్వదించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటెరు చక్రి, శనిగరపు రాజేంద్రప్రసాద్ ,కోడెపాక సనత్ ,బొచ్చు రాణి, కోడేపాక సచిన్ , తిక్క దినేష్, సీపతి తిరుపతి, మట్టే ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిన [redacted]...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంతాయ్ పల్లి కాంగ్రెస్ బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆద్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, సుబ్బరెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్, ఆయా డివిజన్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యం లో హనుమాన్ మహా హోమం





ధర్మపురి ఏప్రిల్ 22(వుదయం విలేకరి): మండలంలోని దమ్మన్న పేటలో శ్రీ వీరభ ద్రేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యం లో సోమవారం హనుమాన్ మహా హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం హనుమాన్ భక్తులంతా మేళతాళా లతో కానుగాకును తీసుకొచ్చి మంటపంపైన అలంక రణ చేశారు.అనంతరం వేద పండి తులు గుండి నరసయ్య శర్మ, సంగన భట్ల విజయ్ శర్మ, ఇందారపు శంకర్ శర్మల ఆధ్వ ర్యంలో మొదట స్వామివారికి మన్య సూక్తపూర్వకంగా క్షీరా భిషేకాలు, నవగ్రహ స్థాపిత దేవత పూజలు, పుణ్యాహవాచనం కలశ గణపతి పూజలు, నవగ్రహ వాస్తు దేవతల పూజలు నిర్వహించారు. అనంత రం శ్రీ సీతారామచంద్ర స్వాముల మూర్తులకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. 11హోమ గుండాల తో హనుమాన్ మూల మంత్ర పూర్వకంగా హోమం పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరిం చారు.

# తడిసిన వరి ధానాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ లో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించి ఈ ధాన్యాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ ఆత్మకూరు మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్ బీజేవైఎం మండల కార్యదర్శి లోడి మహేష్, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, రాగటి మచ్చగిరి, మండల నాయకులు మజ్జిగ నరేష్, గడ్డం స్వామి ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండింతలు పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి...

## : బాచుపల్లి కార్పొరేటర్లు, గ్రామ ప్రజలు





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండింతాలు పెంచిన ఇంటి పన్ను, నీటి బిల్లు వెంటనే తగ్గించాలని, బైరుని చెరువు పరిరక్షణ లో భాగంగా చెరువు సమీపంలో ఉన్న గుడిసెలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తు బాచుపల్లి కార్పొరేటర్లు, బాచుపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు బాచుపల్లి మండల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దాదాపు 38వేల ఇండ్లకు ఉన్నపలంగా రెండింతలు ప్రాపర్టీ టాక్స్ పెంచి వసూలు చేస్తున్న ఇంటి పన్నును కార్పొరేషన్ తక్షణమే తగ్గించాలని, గతం రెండు సంవత్సరాల నుండి అదనంగా చెల్లిస్తున్న ప్రాపర్టీ టాక్స్ను వచ్చే రెండు సంవత్సరాలకి చెల్లించే విధంగా ఏర్పాటు చేయాలని, తక్షణమే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని మధ్య తరగతి, పేద ప్రజలు అధికంగా ఉన్న బాచుపల్లి గ్రామంలో పెంచిన ఇంటి పన్నులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండింతలు పెంచిన ఇంటిపన్ను, నీటి బిల్లులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని, ప్రజలపై హేతుబద్ధంగా పన్ను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్ను ఆధారం జిహెచ్ఎంసి లో ఉన్న రెంటల్ బేస్లో తీసుకోవాలి కానీ భూమి విలువ ద్వారా కాదని, తక్షణమే రెండింతలు పెరిగిన ప్రాపర్టీ టాక్స్ ను తగ్గించాలని డిమాండ్ చేసారు. కౌన్సిల్లో తీర్మానం చేసి పెంచిన రెండింతల ఇంటి పన్ను ను తక్షణమే విరమించుకోవాలని, పెంచిన నీటి బిల్లులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బైరుని చెరువు పరిరక్షణలో భాగంగా సమీపంలో వేసిన గుడిసెలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

బాచుపల్లి కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు కమీషనర్ కు, జిల్లా కలెక్టర్ వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్పొరేటర్లు ఆగం రాజు, ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు వాణి, బాచుపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ కూటమిలను ఓడించండి

## మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కేజీ రామచందర్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) : పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బిజెపి,ఆర్ఎస్ఎస్,ఎన్డీఏ కూటమిని ఓడించాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే.జీ.రామచంద్ర అన్నారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ మెట్రో గార్డెన్ లో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఫాసిస్ట బిజెపి,ఆర్ఎస్ఎస్ ఎన్డీఏ కూటమిని ఓడించాలని నిర్వహించిన ఎన్నికల జిల్లా జనరల్ బాడీ కి సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము సభా అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.జీ.రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం,

ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ఉపాధి కల్పన,విదేశాల నుండి 75 లక్షల కోట్ల నల్లధనాన్ని రప్పించి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రణ,దేశంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు,విద్య,వైద్యం లాంటి హామీలను గుప్పించింది.కానీ ఆచరణలో ఏ ఒక్కటి అమలు చేయలేదు అని ,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పిన మోడీ,పర్మినెంట్ ఉద్యోగాలను కూడా తొలగించారని ఎన్నడూ లేనంత నిరుద్యోగం నేడు పెరిగింది అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్,ఎంటిఎన్ఎల్ లో 97 వేల ఉద్యోగాలకు విఆర్ఎస్ ప్రకటించారు,ప్రజలు విశ్వసించిన ఎల్ఐసి నీ కూడా అమ్ముకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును అప్పనంగా,చవకగా అప్పగిన్స్తు,ఇలా పర్మినెంట్ ఉద్యోగాలనూ,ప్రభుత్వ రంగాలనూ తొలగించి బడా ప్రైవేట్ యాజమానులకు అప్పచెప్పుతున్నారు అని అన్నారు.గతంలో చాయ్ అమ్మిన మాదిరిగా,రైల్వేలు,విద్యుత్తు,రక్షణ, విమాన రంగం ఇలా అన్నిటినీ అమ్మేస్తున్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలే దిక్కుగా మారుస్తున్నారు.సైనికుల నియామకంలో కూడా నాలుగు సంవత్సరాలు అగ్నిపథ్ తీసుకొచ్చారు.ఇలా నేడు ప్రభుత్వ లెక్కల ప్రకారమే చదువుకున్న 12 కోట్ల మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. అసంఘటిత రంగంలో ఉన్న 40 కోట్ల మంది ఐదు నుండి పదివేల రూపాయలతో అర్ధాకలితో జీవిస్తున్నారు.50 శాతానికి పైగా వ్యవసాయంపై జీవించే ప్రజల నడ్డి విరిచే రైతు వ్యతిరేక మూడు చట్టాలను తెచ్చారు అని ఆయన అన్నారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం సరఫరా చేస్తూ 'వికసిత భారత్' అనడం సిగ్గుచేటు తప్ప మరొకటి కాదు.400 సీట్ల ద్వారా మరోసారి అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని మార్చే లక్ష్యంగా బీజేపీ కుట్రలు పన్నుతున్నది.వీటికి వ్యతిరేకంగా నిలబడాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ,జిల్లా నాయకులు కె.కాశీనాథ్,బి.యాదగిరి,ఏ.సలీం,జయలక్ష్మి, కిరణ్,కాళేశ్వర్,రాము,పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ తోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా:

## బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్

- 'భారత్ కి ఉడాన్, బంధన్ సే' కొత్త ట్యాగ్ లైన్
- వెయ్యి మంది ఉద్యోగుల రిక్రూటే లక్ష్యం

Bandhan Life



హైదరాబాద్,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్ బీ తెలిపారు. బంధన్ లైఫ్ ను గతంలో ఏగాన్ లైఫ్ ఇన్సూరెన్స్గా పిలిచేవారన్నారు. 'భారత్ కి ఉడాన్, బంధన్ సే' అనే కొత్త ట్యాగ్ లైన్, పెరుగుతున్న 'మొగ్గ' కొత్త లోగోతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. వేగవంతమైన వృద్ధికి స్థానం కల్పించిన సంస్థలు, వ్యక్తులు, కుటుంబాల ఆర్థిక ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి సహకరించనున్నట్లు తెలిపారు. జీవితంలోని ప్రతి అంశంలోనూ ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి చెందాలన్నారు. వృద్ధిలో భాగంగా వెయ్యి మంది కొత్త సభ్యులను చేర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉనికిని పటిష్టం చేయడం, దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న కస్టమర్ బేస్కు అనుగుణంగా ఉత్పత్తులు, సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నామని పేర్కొన్నారు. బంధన్ లైఫ్ తో వాటాదారుల విలువను పెంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మా దృష్టి సెట్ చేయబడిందన్నారు. సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన భారతదేశం ఆర్థిక విశ్వాసాన్ని సాక్షాత్కరిస్తుందన్నారు. '2047 నాటికి అందరికీ బీమా' కోసం ఐఆర్డీఏఐ విజన్ కింద బీమా రంగం వృద్ధికి సిద్ధంగా ఉందన్నారు. బంధన్ లైఫ్ తన పరిధిని విస్తరించడానికి, దేశవ్యాప్తంగా వ్యక్తులను శక్తివంతం చేయడానికి ఈ వేగాన్ని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. భారతదేశం కలలు, ఆకాంక్షలను పెంపొందించడంలో, సాధికారత కల్పించడంలో మా అంకితభావానికి తిరుగులేదన్నారు. బంధం బలం ఒకరిని మరింత ఎత్తుకు నడిపించగలదని విశ్వసిస్తున్నామని తెలిపారు. బంధన్ లైఫ్ వాటాదారులు ఉన్నత స్థాయికి వెళ్లడానికి వీలు కల్పిస్తుందన్నారు. అత్యుత్తమ డిజిటల్ ఆవిష్కరణలను మిళితం చేసే సమగ్ర బీమా సంస్థగా మారడానికి వ్యూహాత్మక మార్పును సూచిస్తుందన్నారు. బంధన్ లైఫ్ ఐటీమ్ ప్రైమ్ ఉత్పత్తి పేర్లు కొత్త దిశను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. www.bandhanlife.com లో మరిన్ని ఆఫర్ల కోసం సందర్శించాల్సిందిగా కోరారు.

## పుస్తే మెట్టెలు బహుకరించిన జడ్పిటిసి

నర్సాపూర్, ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండల ఉసిరికపల్లి గ్రామనికి చెందిన వడ్ల బాబు, విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్, కుమార్తె వివాహానికి మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పుస్తె, మట్టెలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల్ బిసిసెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, వడ్ల వెంకటేష్, ప్రసాద్, జగన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

సనత్నగర్, ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): సనత్ నగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మందికి టిపిసిసి సెక్రటరీ కోట నీలిమ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన చూసి పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ లో ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన అవకాశం లభిస్తుందన్నారు.

# మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు సిద్ధం చేయాలి

జగత్ పల్లి, మణిగిల్ల గ్రామాల పరిధిలో ఉన్న 81, 82, 79, 80 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కలెక్టర్
పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలిన
పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్ లు, త్రాగు నీరు, మరుగుదొడ్లు) ఉండాలి
- ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- మణిగిల్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్
కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్రం ఇంచార్జికి సూచన
రైతులకు ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలి
కొనుగోలు అనంతరం 24 గంటల్లో ట్యాబు ఎంట్రీ చేసి సకాలంలో రైతులకు నగదు అందేలా చూడాలి
ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
పెద్ద మందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలి
వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలి
వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





వనపర్తి ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి):మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం పెద్ద మందడి మండల పరిధిలోని జగత్ పల్లి, మణిగిల్ల గ్రామాల పరిధిలో ఉన్న 81, 82, 79, 80 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.

ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. బి.ఎల్వో వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగుల పేర్లు గుర్తించి మార్కింగ్ చేసిన వివరాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్ లు, తాగు నీరు, మరుగుదొడ్లు) ఉండాలని ఆదేశించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

మణిగిల్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్రం ఇంచార్జికి సూచించారు. రైతులకు ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలని సూచించారు. కొనుగోలు అనంతరం 24 గంటల్లో ట్యాబు ఎంట్రీ చేసి సకాలంలో రైతులకు నగదు అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను, ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, వైద్యధికారి సాయి ప్రసాద్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.



ములుగు ,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): ఈనెల 24వ తారీఖున ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదల అవుతున్న దృష్ట్యా ,విద్యార్థులు పరీక్షలో ఫెయిల్ అయితే, తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో జిల్లాలోని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు. ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయోగించుకోవాలని,వారు వెంటనే టోల్ ఫ్రీ టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, వారిని సంప్రదించాలని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని, పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని టెలి మానస టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

# సన్ షైన్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ ఎర్త్ డే



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని సన్ సైన్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వరల్డ్ ఎర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి డి ఈ ఓ, ఆర్టీవో కు వరల్డ్ ఎర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు.వరల్డ్ ఎర్త్ డే ను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న జరుపుకుంటారు. ఎర్త్ డే జరుపుకోవడానికి ప్రధాన కారణం వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ ల పై ప్రజలకు అవగాహన కల్పించడం. పర్యావరణ ఉద్యమంలో సాదించిన ప్రగతిని మననం చేసుకోవడానికి ధరిత్రి దినోత్సవం(ఎర్త్ డే) జరుపుకుంటారు. భూమి యొక్క సహజ వనరులను కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందమైన, ఆహ్లాదకరమైన భూమిని అందించడమే ఎర్త్ డే యొక్క లక్ష్యం. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అభిలాష రెడ్డి ప్రిన్సిపాల్ సాధనాలతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యం



బెల్లంపల్లి, ఎప్రిల్22 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో బిజెపి నాయకులు గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశ అభివృద్ధి నరేంద్ర మోడీతోనే సాధ్యమని ప్రధానమంత్రిగా మోడీని మరోసారి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,మండల కార్యదర్శి సిద్ధం మల్లేష్,సీనియర్ నాయకులు తుకారం తుపాకుల చంద్రయ్య,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,బూత్ అధ్యక్షులు ఇప్ప రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయదారులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీస్.



పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గీసుకొండ మండలంలో మొగిలిచర్ల గ్రామము మరియు జానపాక గ్రామాలల్లో గుడుంబా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ అధికారి వై. జ్యోతి (పి ఆర్ ఓ హెచ్. తెలిపారు. ఈ దాడులలో మొగిలిచర్ల గ్రామంలో బి లక్ష్మి నిందితురాలి వద్ద నుండి రెండు లీటర్ల గుడుంబా ను మరియు జానపాక గ్రామము ఎం.విజయ వద్ద నుండి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేస్తూ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా అమ్మిన తయారు చేసిన పీడీ యాక్ట్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి జ్యోతి మరియు సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది శ్రీనివాసు రవీందర్ లోకేష్ ఎక్సైజ్ అధికారులు పలువురు పాల్గొనడం జరిగింది.

## ఓటరు అవగాహన సదస్సులో భాగంగా మెహందీ కార్యక్రమం...



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ల ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉన్న ఓటర్లకు స్వీప్ ఓటర్ అవగాహన సదస్సులో భాగంగా మెహందీ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ అధ్యక్షురాలు సంఘ ఆర్పీలు మోప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది మధుసూదన్ రెడ్డి...

– పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన జీవన్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ వేంపేట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్లాల మధుసూదన్ రెడ్డి తన అనుచరులు 100 మందితో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ప్రస్తుత పొట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ఆకుల లలితా మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయనకు పార్టీ కండువా కాఫీ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి గంగోని బాలయ్య పుప్పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రాధాకృష్ణ డిగ్రీ కళాశాలలో స్వీప్ కార్యక్రమం పై అవగాహన....



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాన్ పార్టిసిపేషన్ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ సూర్ అనే థీమ్ తో సోమవారం ఉదయం 11 గంటలకు కోరుట్ల పట్టణంలో ఉన్న రామకృష్ణ డిగ్రీ కళాశాల యందు విద్యార్థిని విద్యార్థులకు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానం హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్ మున్సిపల్ సిబ్బంది కళాశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ నేతలు..



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచేలా రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేయగా ఆయనకు మద్దతుగా కరీంనగర్ బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కట్ట శంకర్ మ్యాకల మల్లేశం వేముల కృష్ణ బూర్గు హన్మంతు వేడిమెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు%–

## హనుమాన్ దీక్ష స్వామి భీమనాతి రాము కు సన్మానం...

– భీమనాతి రాము భక్తి పాటలతో భక్తి పారవస్యంలో హనుమాన్ దీక్ష స్వాములు..



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఐబి రోడ్ లో గల హనుమాన్ దేవాలయంలో సోమవారం భజన సమితి సన్మానించారు ఆలయ అర్చకులు సత్యనారాయణ ప్రసాద్ గురు స్వామి రాజు గురు స్వామి (ఆటో స్టోర్) భీమనాతి రాము మహేందర్ లను 32 వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ 8వ వార్డ్ కౌన్సిలర్ వెంకీ మాజీ కౌన్సిలర్ రాంప్రసాద్ లు శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మచ్చ సాగర్ రాజు కన్నె స్వామి సంతోష్ గంగ స్వామి ల్యాబ్ రాజు రాజేందర్ సాగర్ దీక్ష సాములు తదితరులు పాల్గొన్నారు

## తునికీ ఆకు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలి

– తుడుందెబ్బ డిమాండ్



కొత్తగూడ ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి):తునికీ ఆకు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలనీ తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూర్కా యాదగిరి అన్నారు. సోమవారం రోజున మండల కేంద్రంలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆదివాసీలు ఆర్థిక సాయం గా ఉపయోగపడే పంటగా తునికి ఆకు సేకరణ పై చర్చించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎండాకాలం లో గిరిజన, గిరిజనేతర ప్రజలకు నెల రోజుల పాటు తనికి సేకరణ ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుందని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్కా యాదగిరి అన్నారు. ఆదివాసీలు, గిరిజనేతరులు కూడా ఉదయాన్నే నాలుగు గంటలకు లేచి అడవికి వెళ్లి చెట్టు చెట్టు, గుట్ట గుట్టలు తిరుగుతూ తునికి కు సేకరిస్తుంటారు, విపరీతంగా కొడుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా ఆకులు సేకరించే కూలీలకు 50 ఆకుల కట్టకు ప్రభుత్వం ఇచ్చే మూడు రూపాయలు కాకుండా 25 పైసలు తునికి ఆకు కాంట్రాక్టర్ చెల్లించాలి, కళ్ళాలపై పని చేస్తున్న కల్లెదారులకు హాండ్లింగ్ చార్జీలు 400 రూపాయలు చెల్లించాలని అన్నారు. ప్రాణాలకు తెగించి అకు సేకరించిన కూలీలకు గాయాలైన వారికి ఒక లక్ష, మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మల్లెల రాము, మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం సందీప్, మల్లెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ ఏర్పాటు చారిత్రాత్మక అవసరం



కొత్తగూడ ఏప్రిల్ 22(వుదయం ప్రతినిది ):భారత విప్లవద్యమాన్ని మలుపు తిప్పిన సిపిఐ ఎంఎల్ ఏర్పాటు చారిత్రాత్మక అవసరంగా వచ్చిందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) గంగారం,కొత్తగూడ మండలాల కార్యదర్శి పూణెం ప్రభాకర్ అన్నారు. నేడు కొత్తగూడ మండల కేంద్రంలో జండా ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రివిజనిజం,నయా రివిజనిజాలను తిరస్కరిస్తూ భారత విప్లవద్యమాన్ని ప్రజాయుద్ధ పందాలు అభివృద్ధి చేయడానికి మార్క్స్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ ఏర్పడిందని అన్నారు. 75 సంవత్సరాల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గ పార్టీలు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. పేదరికం,నిరుద్యోగం,వలసలు ఆకలి చావులు, కులగర్షణలు మత ఉన్మాదం రాజ్యం ఏలుతున్నాయని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మివేసి ప్రజల జీవించే హక్కును కాల రాస్తున్నారని ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు జైలునిర్బంధాలతో రాజ్యమేలుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ఇతర పార్టీలను విమర్శించడం వరకే పరిమితం అవుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మంచినీరు రోడ్డు సౌకర్యం కరెంటు సాగునీరు బ్యాంకు లోన్స్ లాంటి సమస్యలు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నాయని వీటన్నింటిపై పాలకులు దృష్టి పెట్టకపోతే పోరాటం తప్పదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల నాయకులు కంగాల పాపయ్య చిత్తారి పాపయ్య అప్పారావు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్ధి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

– జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): అయిజ మండలం ఉత్తనూర్ గ్రామంలో వంద రోజుల ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ ఉపాధి హామీ పథకం రాష్ట్ర ప్రభుత్వానిది కాదని,కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇచ్చే పథకం అని కూలీలకు తెలియజేశారు. ఒక రోజుకు కూలి 301 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. వారు చేసిన నాలుగు ఐదు వారాల పనికి కూలీలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దానికి స్పందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ప్రభుత్వ అధికారికి ఫోన్ చేసి వారికి కూలీలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. దానికి స్పందించిన అధికారి రెండు, మూడు రోజులలో కూలీ డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. అదేవిధంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ, ఉజ్వల గ్యాస్, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె పకృతి వనాలు, సిసి రోడ్లు ఇలా ఎన్నో పథకాలు అందిస్తుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో నాగర్ కర్నూల్ అభ్యర్థి భరత్ ప్రసాద్ కి కమలం పువ్వు పై ఓటు వేయాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూలీలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు తూముకుంట అంజి, మహేష్, కురవపల్లి భీమన్న, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బయ్యారం మండలంలో గాలి వాన భీభత్సం

- వర్షానికి రైతుల పంటలు తడిసి ముద్ద.
- వరి,మక్కల పంట వడగళ్ల వర్షానికి నేలపాలు.
- గాలికి ఇండ్ల పైకప్పులు రేకుల షెడ్లకు నష్టం.
- ఇదురు గాలికి చెట్లు కూలడంతో విద్యుత్ తీగలు తెగి విద్యుత్ కు అంతరాయం.





బయ్యారం:(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 22: బయ్యారం మండలంలో ఆదివారం రాత్రి అకాల వర్షం గాలి దుమారానికి చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడడంతో పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నెలకొరిగి విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్యనారాయణపురంలో మోటూరి రాధాకృష్ణ ఇంట్లోని కొబ్బరి చెట్టుపై చలిపిడుగు పడి చెట్టు కాలిపోయింది. మండల కేంద్రంలోని కాకతీయ నగర్ సమీపంలో ప్రధాన రహదారిపై బొడ్డుమల్ల చెట్టు కూలి విద్యుత్ తీగలు తెగిపోయాయి. బోడపాటి లక్ష్మీనారాయణ ఇల్లు రేకుల షెడ్డు మహమ్మద్ తాజుద్దీన్ ఇంటి సమీపంలోని రేకుల షెడ్డు గాలి దుమారానికి లేచి వారి డాబాపై పడిపోయాయి బాలాజీ పేట గ్రామంలో వినయ్ చారి జర్నలిస్టు ఇల్లు రేకుల షెడ్డు గాలికి లేచిపోయింది. మండలంలోని రైతుల పంటలు మామిడి కాయలు రాలిపోయాయి, వరి పంట వడగండ్ల వానతో వడ్లు రాలిపోయాయి,మొక్క జొన్న రాశులు తడిసి పోయాయి.

దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ అకాల వర్షం సుమారు గా 150 మిల్లిమీటర్ ల వర్షం కురిసినట్లు సమాచారం.

## బూత్ అధ్యక్షుల సమావేశం...

- ఆప్ కీ బార్ 400 ఫర్ పిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ముందుకెళ్లాలి...
- మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేసుకోవాలి...
- అరవింద్ ని గెలిపిద్దాం మోడీకి బహుమతిగా ఇద్దాం...



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల సమావేశం పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ అధ్యక్షా అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోరుట్ల అసెంబ్లీ ప్రబారి రాం సుధాకర్ పట్టణ ఎలక్షన్ ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబులు విచ్చేసి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూతులో 70శాతం పైగా ఓటింగ్ జరిగిందని ఈసారి కూడా ఓటింగ్ శాతం 70 శాతానికి పైగా పెరిగేలా చూడాలని అదేవిధంగా ప్రతి బూతులో ఓటర్లను కలుస్తూ ఆప్ కి బార్ 400 పిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అని నినాదంతో ప్రధాని నరేంద్ర వోడీని మూడవసారి ప్రధానమంత్రి చేసుకోవాలని మన హిందువులు పార్లమెంటు స్థానాన్ని గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమల వాసు జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పెండం గణేష్ సీనియర్ నాయకులు తిరుమల ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ ఇట్యాల నవీన్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## భారత విముక్తికై విప్లవ పోరాటాలే మార్గం

– గౌని. ఐలయ్య సిపిఐ(ఎంఎల్)న్యూడెమో క్రసీ జిల్లా కార్యదర్శి



కొత్తగూడ ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి ):మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ ఎం.ఎల్ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జండా ఆవిష్కరణ యాదగిరి యుగంధర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ.. భారత దేశ విముక్తికై, పీడిత ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై, వర్గ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా 1969 లో సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆదివాసీలు, గిరిజనులు పేద అట్టడుగు వర్గాలను అణచివేసి దేశ సంపదను లూటీ చేయడానికి వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భూమి, భుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పోరాడి అనేకమంది తమ విలువైన ప్రాణాలను అర్పించారన్నారు. భూస్వామ్య పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద కూటమికి అశేష ప్రజలకు ఉండే వైరుధ్యమే ప్రధాన వైరుధ్యమని గుర్తించి దానికి నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని గుర్తించాలని అందుకోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించి అమలు చేసిన ప్రతిఘటన పోరాట పందాయే మనందరికీ ఆచారనాత్మకం కావాలని వారు అన్నారు. ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద పాసిస్టు బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ మతం ముసుగులో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నాడు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి అనేక చట్ట సవరణలకు పూనుకున్నాడనీ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతతత్వ శక్తులైన బిజెపి, దాని మిత్ర పక్ష పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ ను ఆదరించి ప్రజా ఉద్యమాలకు ప్రజలు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బూర్కా బుచ్చి రాములు, గజ్జి సోమన్న, గజ్జి లింగన్న, పార్టీ ముఖ్యులు పసునూరి రాజమల్లు, పిట్టల దేవేందర్, దేవులపల్లి మంగన్న ,వెంకన్న, ఈసం జగ్గారావు, జామ్లా, బంగారు లక్ష్మయ్య, రమ, నిర్మల, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## 24న వాహనాల వేలం

కాగజ్ నగర్,ఏప్రిల్22,(వుదయం ప్రతినిధి) : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ సమక్షంలో ఈ నేల 24 న తేదీ బుధవారము నాడు ఉదయం 11:00 కి వివిధ కేసుల్లో అక్రమ రవాణా లో పట్టుబడిన వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సామ్యూల్ జాన్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వేలంలో పాల్గొన్నారు. మిగతా వివరాల కొరకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు సంప్రదించి ,పూర్తి వివరాలు తెలుసుకుని వేలం పాట లో పాల్గొనాలని కోరారు.

# ఘనంగా "ప్రపంచ ధరిత్రి దినోత్సవం"

**- జడ్ పి హెచ్ యస్ ఓ టాయి లో విద్యార్థుల ఎకో ఫ్రెండ్లీ ప్రతిజ్ఞ**






కొత్తగూడ ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి ):ఏప్రిల్ 22 న ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని మండలం లోని ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు అందరు కలిసి సామూహికంగా పర్యావరణహితమైన ఎకో ఫ్రెండ్లీ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరోజు రమాదేవి మాట్లాడుతూ నేటి ఆధునిక మానవుడు తన సొంత, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను అనగా అడవులను విచక్షణ రహితంగా నరికి వేయడం వల్ల, ఇంధన, శక్తి అవసరాల కోసం భూ అంతర్భాగం లో ఉన్న ప్రకృతి వనరులను అవసరాల కోసం విచక్షణ రహితంగా కొల్లగొట్టడం, ప్లాస్టిక్ వస్తువులను అతిగా ఉపయోగించడం ద్వారా భూతాపం పెరగడం,వాతావరణం లో వింత వింత మార్పులు చోటు చేసుకొని గ్లోబల్ వార్మింగ్ లాంటివి, ప్రకృతి విపత్తుల లాంటివి సంభవిస్తున్నాయి కావున నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను పరిరక్షించి , ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి, పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడి, భూ మాతను కపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో, ఆంగ్ల ఉపాధ్యాయుడు ర్యావరణ ప్రేమికుడు, వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కొటేశ్వర్, దశరత్ కుమార్,రాజు,రమేష్,మమత,ప్రభాకర్, మధన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి...

**- అరవింద్ గెలుపుకు పునాదులమవుతూ నారీశక్తి చాటుదాం...**

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి**



జగిత్యాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) లోక్ సభ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు మద్దతుగా సారంగాపూర్ మండలం అర్పపెల్లి లక్ష్మీదేవి పల్లి పెంబట్ల ధర్మానాయక్ తండా గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ని గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి అనంతరం డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపుకు పునాదులమవుతూ నారీశక్తి చాటుదామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారనీ అసలైన గ్యారెంటీ అంటే మోడీ నరేంద్ర మోడీ పాలనతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత దక్కిందన్నారు యావత్ ప్రపంచం ఇవాళ నరేంద్రుడి పాలనను కోరుకుంటుందన్నారు ముస్లిం మహిళా సోదరీమణులకు సైతం ట్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు బాటలు పరిచారు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాలన్నింటికి సకల మౌలిక సదుపాయాలు కల్పించి మహిళా సోదరీమణులు ఆత్మనిర్భరంతో ముందుకు సాగేలా కృషి చేశారన్నారు మే 13 న జరగబోయే పార్లమెంటరీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు ఈకార్యక్రమంలో సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్ కోశాధికారి బొమ్మకంటి ప్రమోద్ మండల కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బాదినేని జమున శేఖర్ కంచర్ల నరేష్ ఏలేటి రాజేశ్వర్ రెడ్డి పుట్ట అంజి సాంబార్ మల్లేశం తిరుపతి దూలూరు వంశీ బొమ్మకంటి సత్య చరణ్ ప్రవీణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**- ప్రజావాణికి మొత్తం 08 ఫిర్యాదులు**

**- వనపర్తి జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి**



వనపర్తి ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా నలుమూలల నుండి పరస్పర గొడవలు 02, భూ తగాదా ఫిర్యాదులు 02,భార్య భర్తల ఫిర్యాదులు 04, మొత్తం 08 ఫిర్యాదిదారులు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు.

# ఆరేపల్లిలో 5వ తరగతి విద్యార్థులు వీడ్కోలు

**- అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు**



ధర్మపురి ఏప్రిల్ 22(వుదయం విలేకరి): మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.చిన్నారు లు చేసిన సాంస్కృతిక నృత్యాలు, గీతాలు అలరించాయి.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు బెజ్జంకి నితిన్ కుమార్ మాట్లాడు తూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశామని వారు గొప్ప స్థాయికికు ఎదిగి భవిష్యత్ లో పాఠశా లకు,ఉపా ధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యబృందం మ్యాన పవన్ కుమార్, గుగ్గిల.సరోజ,దుంపేట.చామంతి, అంగన్వాడీ కావేరశాంతి,లక్ష్మీ కాంత,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు, ఎంపీపీ.





ఖానాపురం ఏప్రిల్ 22 ఉదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన విలేఖరి కళ్లెపు వెంకటనారాయణసమ్మక్క దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ కు ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు వంశీచందనలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యుడు ఇరుకు కోటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న నాయకులు గోవిందు రవి, గుడిపూడి నాగేశ్వర్ రావు, ముద్దంగుల సంపత్, యాదగిరిరావు, ఎరుగొండ శ్రీనివాస్, నూకల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించిన

**- జిల్లా ఎస్పీ రితిరాజ్**



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): రోడ్డు ప్రమాదాలలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 2,00,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసారు. ఉండవల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ 2020 సంవత్సరం డిసెంబర్ నెలలో, రాజోలి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ గౌడ్ 2021 సంవత్సరం జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద ఒక్కొక్క కుటుంబానికి 1,00,000/- (ఒక లక్ష) రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓ ని ఆదేశించారు.

ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ. ఓ సతీష్, సూపరింటెండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ రాజశేఖర్ భార్య జానకమ్మ, కానిస్టేబుల్ శంకర్ గౌడ్ తల్లి తండ్రులు మునేశ్వరమ్మ, వెంకటన్న గౌడ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం



రాయపర్తి ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి ,బుధవారం జరగబోయే బహిరంగ సభ కు వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాటోత్ హమ్య, ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్ర తెచ్చిన కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రం, నిరుపేద కుటుంబాలకు భూసంస్కరణ చట్టం, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పేరట గృహ నిర్మాణాలు, మహిళా రిజర్వేషన్లు, గ్రామీణ నిరుపేద కుటుంబాలకు అండగా ఉండడానికి గ్రామీణ స్వయం ఉపాధి పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలు సమైక్యలుగా ఏర్పాటు, రైతు రుణమాఫీ, అనేక సంక్షేమ పథకాలు ఈదేశ భద్రత ,సమగ్రత కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రమించి కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటు వేయించి రాహుల్ గాంధీని ప్రధానిగా గెలిపించుకుందామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలోపాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల నాయకులు భూక్య సమ్మయ్య, మద్దెల వెంకన్న, మునావత్ రవి, రామ, అనుబంధ సంఘాలు, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలసి కృతజ్ఞతలు తెలిపిన అక్షయ తల్లిదండ్రులు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): చిన్నారి అక్షయ తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కాజిపేట నరేష్, సుమలత దంపతుల కుమార్తె అక్షయ(7)గత సంవత్సరం దీపావళి వేడుకలులో ప్రమాద వశాత్తూ గాయపడడంతో మంచానికే పరిమితమైంది. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న అక్షయ గురించి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలుసుకొని చిన్నారి వైద్య చికిత్సలు అందిస్తామని ఆదివారం ప్రకటించిన నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్షయ తండ్రి నరేష్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ చిన్నారి అక్షయకు వైద్యసేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని అన్నారు. తక్షణమే అక్షయ ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఎంజిఎం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి అక్షయకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. అక్షయ వైద్య సేవలపై ఎప్పటికప్పుడు తనకు తెలుసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ కు సూచించారు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడే వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎంజిఎం లో వైద్య సేవలు లేకపోతే హైదరాబాద్ సిఫారసు చేస్తామని అన్నారు. అక్షయ తల్లిదండ్రులు అధైర్య పడవద్దని చిన్నారి అక్షయ త్వరగా కోలుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్రామ కమిటీ సమావేశాల్లో చల్లా ధర్మారెడ్డి..



పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని నల్లబెల్లి,బాలునాయక్ తండ, నార్లవాయి,ముమ్మిడివరం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల సందర్శన...

**- నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..**

**- కొనుగోలు కేంద్ర ఇన్చార్జిలను ఆదేశించిన అదనపు కలెక్టర్ పి రాంబాబు**



జగిత్యాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు సోమవారం సారంగాపూర్ బుగ్గారం మండలాల్లోని యశ్వంత్ రావుపేట బట్టపల్లి పోతారం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు పాలమూరులో ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) : బిజెపి ఎస్సీ మో ర్చా ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 23న మంగళ వారం పాలమూరు జిల్లా కేంద్రంలోని కాళికాంబిక ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని నారాయణపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డి కే అరుణమ్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఇతర రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మేళనానికి ఎస్సీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం ఏప్రిల్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో తరచూ రైతులు హమాలి రైతు కూలీల కోసం మంగళవారం రోజున శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ వ్యాస వరలక్ష్మి లోడి రోహిణి శ్రీలత బొబ్బిలి పద్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు వస్తున్నాయి, రైతులు జాగ్రత్తలు పాటించాలి

**- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): యాసంగి ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం చిట్యాల మండలంలోని అందుకుతండా, గిద ముత్తారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నాయని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా తగు చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొలుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యం విక్రయాలకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చినపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

# బిఅర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కే ఓటు వేయండి...



ఎన్ఎంసీ బిఅర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ ఆద్వర్యంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఎన్నికల్లో విజయం కలగాలని ఆశిస్తూ ఇంటింటికి తిరుగుతూ బిఅర్ఎస్ పార్టీ కారు గుర్తు ఓటు వేయలని బి అర్ ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి, రవికిరణ్ వాకలపూడి, పైడి మాధవి, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, మధుసూదన్, బొబ్బాశ్రీనివాస్, సతీష్ రెడ్డి ,సన్ని,ప్రవీణ్,ముత్యాలు మహిళా అధ్యక్షులు అర్పిత ,సంధ్యారాణి ,సీనియర్ నాయకులు చందు, సతీష్, చంద్ర వెంకటేశ్వర రావు, రవి కాంత్, గోపాల కృష్ణ, శేషగిరి, అఫ్రోజ్, గోపి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవితని గెలిపించండి

**– మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి.**

నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 22: నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నేడు నర్సంపేట పట్టణంలోని ఎం ఎ ఆర్ ఫంక్షన్ హాల్ నందు రానున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి. మాలోత్ కవిత గెలుపు కోసమై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు నేను శాసనసభ్యుడిగా మీ ఆశీర్వాదంతో ఉన్నటువంటి ఐదు సంవత్సరాల టర్మ్ లో జన రంజక పాలనను అందించాను. ప్రజలు ఏం ఆశించారో తెలియదు కానీ, మనల్ని ఎందుకు వదులుకున్నారో తెలియదు కానీ, మనకు అర్థం కాకపోయిన పర్వాలేదు కానీ, గెలిచిన వాళ్లకు, గెలిచిన ఎమ్మెల్యేకు కూడా అర్థం కావడం లేదు. ఇప్పటికి నాలుగు నెలలు దాటింది కాంగ్రెస్ పార్టీ గెలిచి ఈ నాలుగు నెలల కాలంలో నియోజకవర్గానికి ఏం చేసింర్రు మీరు అని అడుగుతున్నాను. ఏమొచ్చింది మన నర్సంపేటకు, మన రైతన్నలకు, కార్మిక కర్షకులకు, మన అక్క చెల్లెళ్లకు. ఎన్నికల ముందు కేసీఆర్ మీద కేసీఆర్ కుటుంబం మీద ఎంత దుష్ప్రచారం చేసింర్రు, ప్రజలకు మాయమాటలు చేపిన్లు, ఇవ్వాళ తేలిపోయింది కదా ఎన్నికల ముందు మీ నోటి నుండి వచ్చిన ప్రతి మాటను సమిక్షిచుకుదాం ఇవ్వాళ గెలిచిన ఎమ్మెల్యే, నాలుగు నెలలు దాటింది కదా, ఒక్కసారైనా ఈ నియోజవర్గ అధికారులతో గానీ %ఇ% డిపార్ట్మెంట్ లతో సమీక్ష జరిగిందా? నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు రైతుకు ఆపద వస్తే, అతనికి కాలుకు ముల్లు దిగిన, మీకు అండగా ఉన్నది బిఆర్ఎస్ పార్టీనే కానీ ఇవ్వాళ గెలిచిన అయన ఎక్కడున్నాడు?



ఒక్కసారైనా రైతుల గురించి మాట్లాడిండ? ఈరోజు పల్లెల్లో పంటలు ఎండిపోతున్నాయి కదా, ఒకసారైనా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపిండా మరి? రైతులు అంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఈరోజు మున్సిపాలిటీలో జరుగుతున్న 40 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు తీసుకొని వచ్చి వాటిని మంజూరు చేయించింది నేనే నీ ప్రభుత్వంలో నీకంటూ ఒక స్థానం ఉంటే నేను తెచ్చిన నిధుల కన్నా అధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపించు. రేపు జరగబోయే ఎన్నికలు మన భవిష్యత్ ఎన్నిక ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కవిత గెలుపు అంటే నర్సంపేటలో ఇది మన అందరికీ గెలుపు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత ని నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, పి ఏ సి ఎస్ ఛైర్మన్లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్స్, తాజా మాజీ సర్పంచ్, క్లస్టర్ భాద్యులు, మండల కమిటీ, పట్టణ కమిటీ ,గ్రామ కమిటీ బాధ్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ విగ్రహం పరిసర ప్రాంతాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**– బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత**



చెన్నరావుపెట. ఏప్రిల్. 22 (వుదయం ప్రతినిధి): ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ. గత కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యస్యామలంగా ఉండేది. మీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో ఈ చెన్నరావుపేట మండలానికి డి. బి ఎం 40. కాలువ ద్వారా సమృద్ధిగా సాగునీరు వచ్చేది.. కానీ ఇప్పటి కాంగ్రెస్ పాలనలో పంటకు సాగునీరు అందక , కరెంట్ సరిగ్గా లేక, పంటలు ఎండిపోయి, పెట్టుబడి అంతా నష్టపోయి, కష్టాలు పడుతున్నా రైతన్నను నేడు ఓదార్చి వారికి ధైర్యాన్ని అందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతులు అనేక కష్టాల పాలవుతున్నారు. కాబట్టి నష్టపోయిన పంట పొలాలను తక్షణమే సర్వే చేసి, రైతులకు పంట నష్టపరిహారం వెంటనే అందించాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పంటలపై బోనస్ కూడా అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము

# మోటకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ ఇంటి ఇంటికి ప్రచారం

యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం మోటకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ ఇంటి ఇంటికి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి బీజేపీ కి ఓటు వేసి బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జి బొట్టు కృష్ణ, మండల అధ్యక్షులు తండా కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్గా నవీన్, బూత్ అధ్యక్షులు జంపాల నాగరాజు, రేగు ఉపేందర్, రేగు మల్లేష్, దేవరకొండ శివ శంకర్, భూమాండ్ల మురళి, రేగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పాండురంరుక్మిణిల కళ్యాణం

నిజాంసాగర్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఈనెల 21 సోమవారం నుండి ఈనెల 28 ఆదివారం వరకు అఖండ హరినామ సప్తహా కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు సోమవారం ఉదయం 7.50 గం.లకు శ్రీశ్రీపాండురంగ%-%రుక్మిణిల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేద పండితుల మంత్రోఛ్చారణల నడుమ రుక్మిణి%-%పాండురంగని కళ్యాణం జరిగింది. ఇందులో భాగంగా 23వ తేదీ మంగళవారం ఉదయం 8.15 గం.లకు హనుమాన్ జయంతి మహోత్సవం, ఈనెల 27వ తేదీనా శనివారం ఉదయం 11.50 గం.లకు దాదా మహారాజ్ గులాల్ నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈనెల 23, 24 తేదీలలో సాయంత్రం గాత భజన, హరిపాఠ్, హరికీర్తన్, హరిజాగరణ, కాకడ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. అదేవిధంగా గాయకులు రాజేందర్‌రావ్ మహారాజ్, దిగంబర్‌రావు మహారాజ్, హన్మంతురావ్ మహారాజ్‌ల ఆధ్వర్యంలో పాండురంగని కీర్తనలు వినిపించబడతాయని పేర్కొన్నారు.

# పోలీస్ తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని 7,65,600/- రూపాయలు సీజ్



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టులలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో సోమవారం ఏలాంటి రశీదు లేని 7,65,600/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు కేంద్రములో చేపట్టినా వాహనాల తనిఖీల్లో 4 లక్షలు, బల్గేరా చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీల్లో 2 లక్షల 50 వేలు అలాగే ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీలలో ఒక వాహనం లో ఏలాంటి రశీదు లేని 58,100/- రూపాయలు, మరోక వాహనంలో 57,500/- రూపాయలను(మొత్తం 7,65,600/-) గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# ఈదురు గాలులతో వర్షం- నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలు

**– సహాయం కోసం ఎదురుచూపు.**



బయ్యారం(వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 23: బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామ పంచాయతీ పరిధి దర్మాపురం గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షాలకు ఇల్లు నేలమట్టమయ్యాయి.గాలి దుమారం తో ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడంతో నిరుపేద కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వర్షంతో ఇల్లు మొత్తం కూలిపోయి,ఇంట్లో నీరు చేరడంతో నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు

# నూతన వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



చెన్నరావుపెట. ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): నూతన దంపతులను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు..చెన్నారావు పేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఖద్దూరి సంపత్ రెడ్డి-స్వరూప దంపతుల కుమారుడు భరత్ రెడ్డి-పూజిత ల రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట పీసీసీ సభ్యులు పెండెం రామ నంద్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి,నియోజకవర్గ కన్వీనర్ తక్కల పెల్లి రవీందర్ రావు,మార్కెట్ కమిట్ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,భూక్య సురేష్,మల్లాడి వీరా రెడ్డి, మహేందర్,చిందం కుమార్,భూక్య హనుమ,రాం చందర్,దేవేందర్,చీర అశోక్,మురహరి శంకర్,మేడి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను భారీ మెజారితో గెలిపించాలి

**–పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ.**



లక్షెట్టిపేట్ ఏప్రిల్ 22 : (వుదయం విలేఖరి ):కాంగ్రెస్ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఎస్ పీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..... టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు ప్రజలందరికీ తెలిసినవే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని తెలిపారు .అనంతరం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...... గతం బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఏలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాం నాయక్ నామినేషన్ కి భారీగా కదిలిన నర్సంపేట బిజెపి శ్రేణులు.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 22: నర్సంపేట నియోజకవర్గం నుండి బీజేపీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ప్రొ సీతారాం నాయక్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా ఖానాపురంలోని ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర కొబ్బరికాయ కొట్టి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు కాంటెస్టెడ్ అభ్యర్థి కభంపాటి పుల్లారావు, నియోజకవర్గ నాయకులు, మండల ఇన్చార్యులు, మండల అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్ యువ మోర్చా కన్వీనర్ గా కొంకిస విగ్నేష్ గౌడ్.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 22: భారతీయ జనతా నర్సంపేట డివిజన్ యువమోర్చా కన్వీనర్ గా కోంకేస విగ్నేష్ గౌడ్ ను నియమించినట్లు తెలిపారు. తను మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ అసెంబ్లీ వారిగా ఇన్చార్జిలను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా నర్సంపేట అసెంబ్లీ యువ మోర్చా కన్వీనర్ గా కొంకీసా విగ్నేష్ గౌడ్ ను నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని తక్షణమే అమలుచేయడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ కి, నర్సంపేట నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ కి, వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు భరత్ వీర్ చక్ర కి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు కి, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . పార్టీ నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీకి నేను రుణపడి ఉంటాను అని అన్నారు.

## గ్రామ సంఘాలు ప్రధాన పాత్ర పోషించాలి



చెన్నరావుపెట . ఏప్రిల్. 22 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలంలో జల్లి గ్రామంలో భవాని గ్రామైక్య సంఘ సమావేశాన్ని సందర్శించిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునుగాల దయాకర్ మాట్లాడుతూ. నేటి సమాజంలో మహిళలకు చిన్న సంఘాల సభ్యులకు బలమైన వేదికలుగా గ్రామ సంఘాలు తోడ్పడుతున్నావని, గ్రామ సంఘాలు సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్య మొదలగు అంశాలలో మహిళలను చైతన్యం చేయడానికి, గ్రామ సంఘాలు వారధిగా నిలిచాయని, పంచ సూత్రాలు, కట్టుబాట్లు జవాబుదారుతనంతో గ్రామ సంఘాలు ప్రయాణించడంలో సంఘ సభ్యుల భాగస్వామ్యం కీలకమైందని డిపిఎం దయాకర్ తెలియజేశారు. ఆర్థికపరమైన అంశాలలో బ్యాంకులకు తీసిపోని విధంగా సేవలు అందిస్తూ, చార్టెడ్ అకౌంట్ ద్వారా ఆడిట్ నిర్వహించుకుంటూ విజయవంతంగా ప్రయాణించడంలో గ్రామస్థాయి సిబ్బంది, సెర్ప్ సిబ్బంది కృషి ప్రశంసనీయమైందని డిపిఎం దయాకర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ఆరోగ్యాలను పర్యావరణాన్ని కాపాడుకోవడం సంఘ సభ్యుల బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుజాత, గ్రామ సంఘం అధ్యక్షురాలు తండ సుజాత, కవిత, రజిత, వివో ఏ అస్మా , చిన్న సంఘాల లీడర్లు మొదలగువారు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు కవల పిల్లలు

**– బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్**



చెన్నారావుపేట ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా, పరకాల నియోజకవర్గం, గీసుగొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్ గారి ఆధ్వర్యంలో మొగిలిచెర్ల,రెడ్డిపాలెం పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ లలో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ,డోర్ స్టిక్కర్లు వేస్తూ, పాంప్లెంట్ పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకు వెళుతూ సుడిగాలి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ మొన్న జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి బిఆర్ ఎస్ ఒక్కటే అని పదేపదే బహిరంగ సభలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం మూలకంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో చాలా నష్టం జరిగిందని అన్నారు.కానీ ముమ్మాటికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో కవల పిల్లల లాంటి వారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్లమెంట్ సభ్యుల గెలుపును ఎవరు ఆపలేరని దుయ్యబట్టారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరు రమేష్ ఏ నియోజకవర్గానికి పోయిన ఆ నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలకు దిక్కులేదు దేశవ్యాప్తంగా అమలు చేస్తారట కూటిల రాయి తీయనోడు ఏటీల రాయి తీసినట్లుగా, కన్నతల్లికి పెట్టనోడు పిన్న తల్లికి బంగారి గాజులు చేపిస్తా అనే చందంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఉందని తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో 12 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకలపల్లి స్వామి, రాధారపు మల్లికార్జున్, కునమల్ల రవి, అప్పని సాగర్, నమతా బాజీ రామకృష్ణ, నరిసెట్టి చంద్రమౌళి, గణిపాక స్వామి, కార్యకర్తలు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కదిలిన చెన్నారావుపేట బీజేపీ శ్రేణులు



చెన్నరావుపెట. ఏప్రిల్. 22. (వుదయం ప్రతినిధి): ఈ రోజు చెన్నారావుపేట నర్సంపేట నియోజకవర్గం నుండి బీజేపీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ప్రొ,,సీతారాం నాయక్ గారి నామినేషన్ ర్యాలీ సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామం నుండి గ్రామ దేవత బొడ్రాయి నుండి బయలుదేరారు దగ్గర కొబ్బరికాయ కొట్టి . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .జిల్లా ఉపాధ్యక్షులు కాంటెస్టెడ్ అభ్యర్థి కథంపాటి పుల్లారావు నియోజకవర్గ జిల్లా ప్రధాన కార్యదర్ అలాగే ఈ వారి ఆధ్వర్యంలో కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకుల వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వనపర్తి మల్లయ్య మండల కన్వీనర్ బిజెపి ఎస్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమృ నాయక్ వివిధ మోర్చల నాయకులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ ఇతర నాయకులు కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు.

# బైబై వైసీపీ... జై జై పులివర్తి నాని

**– నన్ను నమ్మి నాతో నడిచే వారి నమ్మకాన్ని వమ్ము చేయను.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రావారిపాళెం,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిది): మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నాయకులు సోమవారం వి.ఆర్. అగ్రహారంకు చెందిన వార్డు మెంబర్ పీట్ల మణి ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. బోడేవాండ్ల పల్లి పంచాయతీ కి చెందిన 20 వై సి పి కుటుంబాలు పార్టీ ని వీడి టిడిపి లో చేరారు. వారిలో ఉప సర్పంచి చలపతి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, లక్ష్మయ్య, తాతయ్య, అన్వర్ బాష, పవన్ కుమార్, సోమవారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్, రాజా రెడ్డి, మణి నియోజకవర్గ అభివృద్ధి పులివర్తి నాని తోనే సాధ్యమని భావించి వైసీపీ వీడినట్లు తెలిపారు. భారీ మెజారిటీతో పులివర్తి నానిని గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చిన్నగొట్టిగల్లు మండలంలో నెళ్లట్లువారిపల్లి పంచాయతీ, బొంబాయి చెరువు పల్లి హరిజన వాడలో కరుడు కట్టిన వై సి పి కార్యకర్తలు కంకణాలు ఈశ్వరయ్య, కే రామక్రిష్ణ లు పులివర్తినాని సమక్షంలో టిడిపి పార్టీ లో చేరారు. ఏళ్ల తరబడి జెండా మోసిన సమస్యలు పరిష్కరించడంలో ఎంఎల్ఏ విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి పులివర్తినాని టిడిపి కండువా వేసి సాదర%శీ%గా పార్టీలోకి ఆహ్వానించారు.

పాకాల మండలంలో. చెన్నుగారిపల్లి పంచాయతీ హరిజన వాడ లోని 40 కుటుంబాలు వై సి పి ని వీడి టిడిపిలో చేరారు. సోమవారం పులివర్తినాని సమక్షంలో భాస్కర్, వెంకటేశ్,ఓంకార్,లోకేష్, శివ కుమార్, ప్రకాష్, ఎల్లప్ప, రమేష్ బాబు, జానకి రామ్, మోహన్ కుమార్, సురేంద్ర, వార్డ్ మెంబర్ పూర్ణ జయంతి, సారిక, దివ్య, లత, దుర్గ, విజయ లక్ష్మి, తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. త్వరలో మన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని గ్రామాల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి ఏప్రిల్ 22 ( వు ద యం ప్రతినిధి) నేడు (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా బిజనపల్లి లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు, బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, యువజన, మహిళా నాయకులు కాంగ్రెస్ అభిమానులు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి నామినేషన్ అనంతరం మన ప్రియతమ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, పాల్గొంటున్నట్లు తెలిపారు

# కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వెలిచాల రాజేందర్ రావు




కరీంనగర్, ఏప్రిల్22(వుదయం ప్రతినిధి): ఉద్యమాలకు ఊపిరి పోసిన కరీంనగర్ గడ్డ... ఏందరో మేధావులను పార్లమెంట్ కి పంపిన కరీంనగర్ అడ్డ ఇక్కడ మనం ఎగురవేద్దాం మూడు రంగుల కాంగ్రెస్ జెండా అంటూ కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్ శాసనసభ్యులు సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , చొప్పదండి శాసనసభ్యులు వేడివల్లి సత్యం హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వోడితల ప్రణవ్ , పురుమల్ల శ్రీనివాస్ తో కలిసి నామినేషన్ దాఖలు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని జ్యోతిబా పూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంటు యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**– యువకుల బలిదానాలు చూసి సోనియామ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. ఎమ్మెల్యే రేవూరి.**



పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, ఆక్రమాలు తప్ప ఏమి లేదు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5న్యాయలతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ఈ 5 న్యాయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలి. వాడ వాడల, గ్రామ గ్రామాన వెళ్లి ప్రజలకు వివరించాలి. అసెంబ్లీ ఎన్నికలలో 6 గ్యారంటీలు ఇచ్చాము ఇప్పటికీ ఐదు గ్యారెంటీలను అమలు చేసాం. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం. రానున్న 25రోజులు మీరు కష్ట పడండి 5ఏళ్ళు మీకోసం మేము కష్టపడతాం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి కృషి చేస్తాం.లివరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గారు మాట్లాడుతూలి మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమి కొట్టాలి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మూడు లక్షలు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు బిజెపి అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దు ప్రభుత్వ సంస్థలను అమ్మే బీజేపీ కావాలా దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ కావాలో ఆలోచన చేయండి. ఐదు న్యాయాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ప్రాతినిధ్యం ఎంతో అవసరం ఉంది. నా గెలుపు కోసం మీరు పని చేయండి రానున్న ఐదేళ్లు మీ కోసం నేను పని చేస్తాను. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కష్టపడాలి. మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గారి గెలుపులో యువత అందరూ భాగస్వాములు కావాలి. బిజెపి మత రాజకీయాలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు యూత్ కాంగ్రెస్ నాయ౦కులు అందరూ కష్టపడాలి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఎంతో భవిష్యత్తు ఉంది రానున్న రోజులలో రాజకీయాలలో యువత కృషి మరువలేనిది అవుతుంది. బిజెపి అబద్దపు ప్రచారాలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత అందరూ ముందుకు రావాలి.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసాచారి, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు రమాకాంత్ రెడ్డి నియోజకవర్గ, మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శతకలశ కుంబాభిషేకం....



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల 15 నిమిషాలకు శత కలశం కుంభాభిషేకం నిర్వహించారు ఉదయం సుప్రభాత సేవ అనంతరం అభిషేకములు శీతకలశపాభిషేకంలో భాగంగా భక్తులు మహిళలు పిందెలతో నీళ్లు తీసుకువచ్చి స్వామివారిని అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్ శ్రీధర్ శ్రీకాంత్ గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ భక్తులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆశీర్వదిస్తే మీ సేవలోనే ఉంటా..

**– మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**



కొండపాక/వుదయం: ఆశీర్వదిస్తే తుది శ్వాస వరకు మీ సేవలోనే ఉంటానని మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దుద్దెడలో బైక్ ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమానికి పురిటి గడ్డ ఆయన ఈ ప్రాంతం నుండి కనీసం బిఆర్ఎస్ కు పోటీ చేసేందుకు ఒక్క ఉద్యమ అభ్యర్థి దొరకలేదా అన్నారు.లిక్కర్ కేసులో కవిత తీహార్ జైలుకెళ్ళిందని రాబోయే రోజుల్లో హరీష్ రావు కూడా అక్కడికేనన్నారు.వెంకట్రాంరెడ్డి నిజాయితీగా ఈ ప్రాంతంలో పనిచేసి ఉంటే, ప్రజలపై విశ్వాసమే ఉంటే, అవినీతి చేయకుంటే ఒక్క పోలీస్ లేకుండా ముంపు గ్రామాల్లో పర్యటించే దమ్ముందా అని ప్రశ్నించారు.అత్యున్నత పదవిలో ఉండి కాళ్లు మొక్కి ఎమ్మెల్సీ అయిన వెంకటరామిరెడ్డి మూడేళ్లు ఎమ్మెల్సీగా చేసింది ఏంటి, రేపు ఎంపీగా గెలిస్తే ఏం చేస్తాడని ఆలోచించాలన్నారు. డబ్బు సంచులను నమ్ముకుని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కులాన్ని నమ్ముకుని కాంగ్రెస్ అభ్యర్థి మీ ముందుకు వస్తున్నాడని కులమతం కాదు సర్వేజనా సుఖినోభవంతు అని నమ్మి మేము మీ ముందుకు వస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ నిరుపేదలకు ఇస్తానన్న 4వేలు పింఛను ఇవ్వలేదు కానీ రేవంత్ రెడ్డి మాత్రం నెలకు నాలుగు లక్షల జీతం తీసుకుంటున్నాడు అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపు తప్ప నాకు ఇంకొక వ్యాపకం లేదన్నారు.పీర్ ఏక్ బార్ మోడీ సర్కార్ ముమ్మాటికి ఖాయమని మోదీ సర్కార్కు మెదక్ ప్రజలకు మధ్య వారధిగా ఉంటానన్నారు.రామరాజ్యం మోడీ తోనే సాధ్యమని మెదక్ గడ్డపై కాషాయ జెండాను ఎగరవేసేందుకు కృషి చేయాలన్నారు.తాను రేవంత్ రెడ్డి కంటే రెండు ఆకులు ఎక్కువగానే చదువుకున్నాను అని చెప్పారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సిద్దిపేట ,మెదక్ కు రైల్వే లైన్ రాలేదన్నారు. కానీ పదేళ్ల మోడీ పాలనలో మెదక్ కు సిద్దిపేట కి రైల్వే లైన్ నిర్మాణమైందని గుర్తు చేశారు. కెసిఆర్ దోచుకున్న అవినీతి సొమ్మును పేదలకు పంచుతామని స్పష్టం చేశారు.తక్షణమే రైతు రుణమాఫీ చేయడం చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ సీఎం రేవంత్ ను డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం శశిధర్ రెడ్డి ,కొండపాక మండల అధ్యక్షుడు నీల సత్యం ముదిరాజ్, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ,బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్, బిజెపి నాయకుడు మాజీ సర్పంచ్ బడేకోలు నరసింహులు యాదవ్,అరెపల్లి లింగం గౌడ్, గజ్వేల్లి పాండరీ, గడ్డమీది రామస్వామి, వడ్లకొండ శ్రీహరి,ఉనుగురి సురేష్, జక్కుల అనిల్, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవం పెరగాలి

**– 27 ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరణ.**
**– బహుజనుల ఆత్మీయ సమావేశంలో పులివర్తి నాని వెల్లడి.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): వైసీపీ అహంకార ప్రభుత్వం పోయి%ొ%దళితుల ఆత్మగౌరవం గెలవాలన్నదే మా లక్ష్యం, రాబోయే టిడిపి ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని. చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం పాకాల మండలం, దామలచెరువు పంచాయతీ, జింకలమిట్ట గ్రామంలో బహుజనుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి నాని, దగ్గుమళ్ళ ప్రసాదరావు కుమారుడు దగ్గుమళ్ళ రాదే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమం కోసమే ఖర్చుచేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వైసీపీ ప్రభుత్వం ఆపేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని, విదేశీశిద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్, పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ కార్యక్రమాలతోపాటు ఎస్సీ విద్యార్థులకోసం డిగ్రీ గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు టీడీపీ కృషి చేస్తుందన్నారు. ఎటువంటి మళ్లింపులు లేకుండా చట్టప్రకారం సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికే ఖర్చుచేస్తామన్నారు.సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అకాల వర్షంతో నివాసపు ఇల్లు ధ్వంసం



నిజాంసాగర్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు విపరీతమైన గాలితో అకాల వర్షం కొయ్యడంతో గ్రామానికి చెందిన గాండ్ల నారాయణ నివాసపు రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. గత కొంతకాలం క్రితమే అప్పులు చేసి మరీ ఇల్లు నిర్మించి జీవనం కొనసాగిస్తున్నారు. చెడగొట్టు వాన వలన ఇల్లు ధ్వంసం కావడం చేత కన్నీరు మున్నీరు ఆయు విలపిస్తున్నారు. మమ్మల్ని ప్రభుత్వమే కాపాడాలని ఆయన వేడుకున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

# సాయి సాత్విక్ ని సన్మానించిన ఎం జె పి ప్రిన్సిపాల్ మల్లన్న

కమలాపూర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): 8 వ తరగతి కోసం జరిగిన ఎస్ ఓ ఈ ప్రవేశ పరీక్ష లో కమలాపూర్ ఎం జె పి పాఠశాలలో చదువుతున్న సాయి సాత్విక్ అనే విద్యార్థి సీటు సాధించాడు. ఆ విద్యార్థి నీ పాఠశాల ప్రిన్సిపల్ మల్లన్న శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మల్లన్న మాట్లాడుతూ చదువులో మరింత ముందుకు సాగాలని ఎన్ని కష్టాలు వచ్చిన చదువుని వదులుకోవద్దని సూచించారు. పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని అన్నారు. ప్రిన్సిపల్ మల్లన్న కి బహుమానంగా విద్యార్థి సాయి సాత్విక్ పూల మొక్కని ఇచ్చారు.



# సినిమా



## కొత్త లుక్‌లో ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఆతృతగా వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఆర్ ఆర్ ఆర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ ఆ తరువాత 2023లో అసలే కనిపించలేదు. ఇక ఈ ఏడాది దేవరతో ఎన్టీఆర్ సందడి చేయనుండగా.. ఫ్యాన్స్ ఇప్పటినుంచే సంబరాలు మొదలుపెట్టారు. అయితే ఎన్టీఆర్ దేవర సినిమా తర్వాత వార్ 2 సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో తారక్ నెగటివ్ రోల్‌లో కనిపిస్తారని సమాచారం. అయాన్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతుండగా.. రీసెంట్ గా ఎన్టీఆర్ కూడా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొన్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ ముంబైలోనే ఉన్నాడు. అయితే తారక్ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఎన్టీఆర్ కొరటాల శివ కాంబోలో వస్తున్న చిత్రం 'దేవర' ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా వస్తున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నాగ చైతన్య మూవీ నుండి తప్పుకున్న మహానటి!



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మహానటి గా గుర్తింపు పొందిన నటి కీర్తి సురేష్. ఒకప్పుడు హెూమ్లీ గా సినిమాలు మాత్రమే చేసే కీర్తి ప్రస్తుతం బోల్డ్ సీన్స్ కు కూడా ఒకే చెప్పడం ఆశ్చర్యం వేస్తుందని ఆమె అభిమానులు అంటున్నారు.అలాంటి అందాల ముద్దుగుమ్మ మహానటి గా పాపులారిటి సంపాదించుకున్న కీర్తి సురేష్ ఆ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి తప్పకుందా..?అంటే అవునన్నా సమాధానమే వినిపిస్తుంది. టాలీవుడ్ఇండస్ట్రీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్కీర్తి సురేష్ ప్రెసెంట్ టాలీవుడ్ –కోలీవుడ్ –బాలీవుడ్ సినిమా లతో బిజీ గా ముందుకు వెళుతుంది . మరి ముఖ్యంగా తెలుగు లో భోళా శంకర్సినిమా ఫ్లాప్ అయిన తర్వాత అమ్మడి కెరియర్ మొత్తం కొలప్స్ అయిపోతుందని ఎంత అనుకున్నారు .కానీ కీర్తి సురేష్ ఎవరు ఊహించిన విధంగా బాలీవుడ్ సినిమాల కు ఓకే చేసింది. అక్కడ బోల్డ్ పాత్ర లో కనిపించడానికి కూడా సిద్ధంగా ఉంది అంటూ ప్రచారం జరిగింది. తాజాగా టాలీవుడ్ లో ఆమె నాగ చైతన్య సరసన తండేల్ అనే సినిమా లో నటించడానికి ఓకే చెప్పింది అంటూ ప్రచారం జరిగింది. అయితే సడన్గా ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్టు నుంచి కీర్తి సురేష్ తప్పుకుంటున్నట్లు ఓ న్యూస్ వైరల్ గా మారింది .ఆమెకున్న బిజీ షెడ్యూల్స్ కారణం గా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందా..? లేక హీరోయిన్ సాయి పల్లవి కావడంతో తన క్యారెక్టర్ కి పెద్దగా డిమాండ్ ఉండదు అని ఆలోచించే సినిమా నుంచి బయటకు వచ్చేసిందా..? తెలియాల్సి ఉంది. మొత్తానికి కీర్తి సురేష్ తీసుకున్న ఒక్క నిర్ణయం ఇప్పుడు ఆమె పేరు ఇండస్ట్రీ లో మారు మ్రోగియేలా చేస్తుంది. చూద్దాం మరి ఇది ఎంతవరకు వెళు _ందో..? ఆమెకు ఎలాంటి పేరు తెచ్చిపెడుతుందో..?

## ఒకే నెలలో కమల్ రెండు సినిమాలు..?



లోక నాయకుడు కమల్ హాసన్ కొంత కాలం క్రితం లోకేష్ కనకరాజు దర్శకత్వంలో రూపొందిన విక్రమ్ అనే సినిమాలో హీరోగా నటించిన అదిరిపోయే రేంజ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న విషయం మన అందరికీ తెలిసిందే.ఈ మూవీ తర్వాత కమల్ వరుస పెట్టి సినిమాలను ఓకే చేస్తూ వస్తున్నాడు. ఇకపోతే కమల్ విక్రమ్సినిమా కంటే ముందే శంకర్ దర్శకత్వంలో "ఇండియన్ 2" అనే మూవీ ని మొదలు పెట్టాడు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సినిమా ఆగిపోయింది.ఇక విక్రమ్ సూపర్ హిట్ విజయం సాధించడంతో కమల్ క్రేజ్ ఒక్క సారిగా పెరగడంతో మళ్లీ తిరిగి "ఇండియన్ 2" ను ప్రారంభించారు. అందులో భాగంగా ఇప్పటికే "ఇండియన్ 2" సినిమాకు సంబంధించిన షూటింగ్ మరియు ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. కొన్ని రోజుల క్రితమే ఈ మూవీ ని ఈ సంవత్సరం జూన్ నెలలో విడుదల చేయనున్నట్లు ఈ మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఇకపోతే కమల్ ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న "కల్కి 2898 ఏడి" సినిమాలో ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఇకపోతే ఈ సినిమాను కూడా ఈ సంవత్సరం జూన్ నెలలోనే విడుదల చేసే ఆలోచన లో ఈ మూవీ బృందం ఉన్నట్లు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటనలు మరో కొన్ని రోజుల్లో విడుదల చేయబోతున్నట్లు ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది . ఒక వేళ ఈ వార్త కనుక నిజం అయినట్లు అయితే కమల్ నటించిన రెండు క్రేజీ మూవీ లు ఒకే నెలలో విడుదల అవుతాయి.

## కాజల్ అగర్వాల్ సత్యభామ రిలీజ్ టైం ఫిక్స్



అందం, అభినయంతోపాటు పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టే భామల్లో టాప్‌లో ఉంటుంది టాలీవుడ్ కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ ఈ బ్యూటీ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం సత్యభామ కాజల్ 60గా వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ వీడియో లాంఛ్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది.క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సుమన్ చిక్కాలా దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా సత్యభామ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు మేకర్స్. స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో విడుదల తేదీని ప్రకటించారు. మే 17న సినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కొన్ని రోజుల క్రితం సత్యభామలో కాజల్ అగర్వాల్, నవీన్‌చంద్ర మధ్య వచ్చే పలు సన్నివేశాలను చిత్రీకరించారని సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు దర్శనమిచ్చాయని తెలిసిందే. ఈ మూవీని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ భయంతో పరిచయం లేని పోలీసాఫీసర్ సత్యభామగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. కాజల్ అగర్వాల్ ప్రస్తుతం శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది.



## వంద రోజుల క్లబ్‌లో 'హనుమాన్'

ఈ ఏడాదిలో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన హనుమాన్ సినిమా బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపింది. తాజాగా 100 రోజుల క్లబ్‌లో చేరడమేకాకుండా అరుదైన రికార్డ్ కూడా సెట్ చేసింది. ఈ ఏడాది సంక్రాంతి విజేతగా నిలిచిన ఈ మూవీలో తేజ సజ్జా హీరోగా నటించగా ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేశాడు. వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలో కనిపించింది. బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాలతో పోటీని తట్టుకుని రూ. 300 కోట్ల కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం జీ5 ద్వారా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ప్రస్తుత రోజుల్లో ఒక సినిమా పట్టుమని 10 రోజులు ఆడటం చాలా కష్టంగా మారింది. సినిమా విడుదలై రెండు వారాలు గడుస్తే చాలు పోస్టర్ మారిపోతుంది. అలాంటిది హనుమాన్ సినిమా 100 రోజులు 25 సెంటర్స్‌లలో ప్రదర్శించబడింది. తాజాగా ఈ విషయాన్ని మేకర్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సోషల్‌మీడియాలో ఇలా చెప్పుకొచ్చారు. 'ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ఈ ఆనంద సమయంలో మీరు చూపుతున్న ప్రేమతో నా హృదయం నిండిపోయింది. హనుమాన్ 100 రోజుల వేడుకలను థియేటర్లలో జరుపుకోవడం నేను జీవితాంతం ఆరాధించే క్షణం. ఈ రోజుల్లో 100 రోజుల పాటు ఒక సినిమా రన్ కావడం చాలా కష్టం.. అలాంటిది హనుమాన్‌కు దక్కిన ఈ గౌరవం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. మాలో ఇంతటి సంతోషానికి కారణమైన ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు ఎల్లవేళలా అపూర్వమైన మద్దతునిచ్చిన మీడియా మిత్రులకు, నా టీమ్ మొత్తానికి ధన్యవాదాలు.' అని ఆయన పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఆ చిత్ర హీరో తేజ సజ్జా కూడా తన ఆనందాన్ని పంచుకున్నారు. హనుమాన్ విజయం 'మాలో ఆనందాన్ని నింపింది. ఇంతటి విజయానికి కారణం ప్రేక్షకులే.. దీనిని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. నా జీవితంలో హనుమాన్ ఒక మధురమైన జ్ఞాపకం.' అని చెప్పారు. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' రానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 25 నుంచి తెలంగాణకు బీజేపీ జాతీయ నేతలు

-మొదటి పేజీ తరువాయి

అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, సోమవారాల్లో వివిధ సమావేశాల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ



ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి వస్తున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్దేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# 12 నియోజకవర్గాల్లోనే కేసీఆర్ యాత్ర

-మొదటి పేజీ తరువాయి


తేదీ వరకు నిర్వహించే ఈ యాత్రలో 24 రోడ్‌షోలు నిర్వహించబోతున్నారు. ఈమేరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇది పూర్తిగా ఎన్నికల ప్రచార యాత్రం. కానీ, దీనిని అధికారికంగా ఆ పార్టీ ప్రకటించుకోలేని పరిస్థితి. ప్రజల సమస్యల పరిష్కార యాత్రగా పరిష్కారం చేసుకుంటోంది. ఇదిలా ఉంటే కేసీఆర్ బస్సు యాత్రలో ఐదు నియోజకవర్గాలను వదిలేశారు. 12 నియోజకవర్గాల్లో మాత్రమే సాగాలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. దీంతో ఆ ఐదు నియోజకవర్గాలను ఎవరి కోసం వదిలేశారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రలో ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలు లేవు. దీంతో ఆ నియోజకవర్గాలను కేసీఆర్ కావాలనే తప్పించారని తెలుస్తోంది. వాటిలో మల్కాజ్‌గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్, ఆదిలాబాద్ స్థానాలను బీజేపీకి వదిలేసినట్లు తెలుస్తోంది. ఇక హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎంకు కేటాయించారని ప్రచారం జరుగుతోంది. కూతురు



కవితను జైలు నుంచి బయటకు తీసుకు వచ్చేందుకు కేసీఆర్ ఇప్పటికే బీజేపీ నుంచి సుపారీ తీసుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో పలు స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను నిలిపారని తెలిపారు. ఇప్పుడు రేవంత వ్యాఖ్యలను నిజం చేసేలా కేసీఆర్ బస్సు యాత్రను 5 నియోజకవర్గాలను మినహాయించారు. ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర లేదు. దీంతో బీజేపీ ? బీఆర్ఎస్ ఒక్కటే అన్న కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఇదిలా ఉంటే.. బస్సు యాత్ర లేని నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. కానీ ఏప్రిల్ 24 నుంచి మే 10వ తేదీ వరకు పూర్తిగా కేసీఆర్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో ఐదు నియోజకవర్గాల్లో సభలు లేనట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో మాత్రం కేటీఆర్, హరీశ్‌రావుతో రోడ్‌షోలు నిర్వహిస్తారని సమాచారం. మిగతా నాలుగు నియోజకవర్గాలను బీజేపీ కోసం వదిలేసినట్లే అని తెలుస్తోంది.

# ఈ నెల 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

తెలంగాణలో ఇప్పుడు ఫలితాల పర్వం కొనసాగుతోంది. ఇక గతనెలలో తెలంగాణలో ఇంటర్మీడియేట్ పరీక్షలు జరిగాయి. అయితే ఫలితాల కోసం విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. తెలంగాణ ఇంటర్ ఫలితాల విడుదలపై ఇంటర్మీడియట్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో ఫలితాలను విద్యాశాఖ సెక్రటరీ విడుదల చేస్తారని ప్రకటించింది. ఒకేసారి ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదల చేస్తామని బోర్డు అధికారులు తెలిపారు. ఇక ఈ ఏడాది దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. ఇందులో 4.78 లక్షల మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఉంటే.. 4 లక్షలకు పైగా ద్వితీయ సంవత్సరం స్టూడెంట్స్ ఉన్నారు. వీరందరూ పరీక్ష ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తి కాగా, ఫలితాలు విడుదల చేసేందుకు సిద్ధమైంది. మార్కుల నమోదు పాటు



సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టారు.

# పొలిటికల్ మైండ్ గేమ్‌లో పార్టీలు

**హైదరాబాద్ :** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేశాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా, కోమటి రెడ్డి వంటి మంత్రులు ఇలాంటి వ్యాఖ్యలతో మైండ్ గేమ్ లో దిగారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించుకుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 7 శాతం ఓట్లతో ఒక్క స్థానం గెలిచిన బీజేపీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతం ఓట్లతో 8 స్థానాలు గెల్చుకుంది. అంతే కాకుండా దాదాపు 19 స్థానాల్లో రెండో స్థానంలో బీజేపీ నిలబడటం విశేషం . ఇందులో ఎక్కువ గ్రేటర్ హైదరాబాద్ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. కొందరికి టికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇదే క్రమంలో బీజేపీ మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని అల్టిమేటం జారీ చేయడం విశేషం. తమ పార్టీ గేట్ ఓపెన్ చేస్తే 48 గంటల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెబుతున్నారు. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు తమ అంతర్గత సంభాషణల్లోను చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు సస్పేషనల్ కామెంట్స్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిలబడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం బీజేపీ చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు.

## బెంగళూరు వేదికగా ఖమ్మం పాలిటిక్స్




-మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస రెడ్డి పట్టుబడుతున్నారు. ఆయన సోదరుడు ప్రసాద్ రెడ్డికే సీటు కావాలని పొంగులేటి హైకమాండ్‌పై ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు.. తన భార్య నందినికి సీట్లు ఇవ్వకపోతే రాయల నాగేశ్వర రావుకు ఖమ్మం టికెట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. దీంతో, కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ వద్దకు ఖమ్మం సీటు పంచాయితీ వెళ్లింది. తాజాగా డీకే శివకుమార్.. పొంగులేటి, భట్టి విక్రమార్కను బెంగళూరుకు పిలిపించారు. ఈ సందర్భంగా ఖమ్మం సీటు విషయమై మంతనాలు జరుపుతున్నారు. దీంతో, ఈరోజు సాయంత్రంలోగా ఖమ్మం సీటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాయలను గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా నియమించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం వల్ల రాయల నాగేశ్వరరావు ఇంకా బాధ్యతలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన పేరును తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. గతంలో రాయల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 25తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనుంది. కాబట్టి ఈరోజు లేదా రేపు ఈ మూడు నియోజకవర్గాలకు హస్తం పార్టీ అభ్యర్థులను ప్రకటించవచ్చని నాయకులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే నెల 11 వరకు గడువు ఉంది. పోలింగ్ మే 13వ తేదీన జరుగనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ నాలుగో తేదీన విడుదలవుతాయి.

## మందు బాబులకు బ్యాడ్ న్యూస్.. మద్యం షాపులు బంద్..



చాలా మందికి మద్యం లేనిదే రోజు గడవదు. కొందరు ఉదయం నుంచే మొదలు పెడుతుంటే మరి కొందరు రాత్రి కాగానే వైన్స్ షాపులకు దారి పట్టాల్సిందే. ముందు సమ్మర్ సీజన్ బీర్లకు భలే గిరాకీ ఉంటుంది. ఈ నేపథ్యంలో మద్యం ప్రియులకు షాకింగ్ వార్త ఒకటుంది. హైదరాబాద్‌లో మంగళవారం మద్యం దుకాణాలు మూసివేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు మంగళవారం మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 23న నగరంలో మద్యం షాపులు మూసి ఉండనున్నాయని హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు వైన్స్ షాపులు మూసి ఉండనున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి షాపులను తెరిచినట్లయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాగా, హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో భారీ ఎత్తున శోభయాత్ర కొనసాగుతుంది. ఈ శోభయాత్రలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో ఈ వారంలో మద్యం షాపులు మూసి వేయడం రెండో సారి. ఏప్రిల్ 17న శ్రీరామనవమి సందర్భంగా నగరంలో వైన్స్ షాపులు మూసి ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు బంద్ చేయనుండడంతో మద్యం ప్రియులకు వారంలోనే రెండు సార్లు షాక్ తగిలినట్లైంది. అలాగే గత ఆదివారం మాంసం దుకాణాలు కూడా మూసేసిన సంగతి తెలిసిందే. జైన మత ప్రచారకుడు మహావీర్ జయంతి నేపథ్యంలో చికెన్, మటన్ దుకాణాలు మూసేస్తూ జీహెచ్ఎంసీ ఆదేశించిన విషయం తెలిసిందే.

## ఆగస్టు 15లోపు రుణమాఫీ



-మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించారు. అందుకే నిజామాబాద్ ప్రజలు ఆమెను ఓడించారన్నారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదన్నారు.
మరోవైపు ధర్మపురి అర్వింద్ స్పైసిస్ బోర్డు తీసుకువచ్చి పసుపు బోర్డుగా చెబుతున్నారని మండిపడ్డారు. ఇక్కడి రైతులు అందరూ ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే పసుపు బోర్డు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 17లోగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీచేసి వారి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేస్తే రేవంత్ రెడ్డికి వేసినట్లేనని... ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత తనదే అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మతాలను కూడా రాజకీయాలకు బీజేపీ వాడుకుంటోందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్ తన ఫాంహౌస్‌లో మాత్రం వరి వేశారని గుర్తు చేశారు. రైతులు ఎంత పంట అయినా పండించవచ్చునని... ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తమదే అన్నారు. నిజామాబాద్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.